ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
సుఖ అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
సోమవారం 27 మే 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 67 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

## గుట్కా, పాన్ మసాలాపై నిషేధం

రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఉత్తర్వులు జారీ




● 2లో

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# తెలంగాణలో భారీ వర్షాలు..

## వేర్వేరు ఘటనల్లో పది మంది మృత్యువాత..

**హైదరాబాద్, మే 26 (అక్షరం న్యూస్)** తెలంగాణలోని పలు జిల్లాల్లో ఆదివారం సాయంత్రం ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులకు పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దాంతో పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం నెలకొన్నది. వర్షాలకు వేర్వేరు ఘటనల్లో పది మంది మృతి చెందారు. దీంతో మృతుల కుటుంబాల్లో విషాదం అలుముకున్నది. నాగర్ కర్నూలు జిల్లాలో ఆదివారం వర్షం కురిసింది. తాడూరు మండలం ఇంద్రకల్ గ్రామ శివారులో షెడ్ నిర్మాణంలో ఉండగా.. సాయంత్రం వర్షానికి గోడ కూలిపోయింది. ఈ ఘటనలో నలుగురు మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.
మృతుల్లో కోళ్ల ఫామ్ యజమానితో పాటు అతని కుమార్తె, ఇద్దరు కూలిలో చనిపోయారు. మృతులను కోళ్లఫామ్

మిగతా 2లో..



## పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్‌కు

# సర్వం సిద్ధం..



హైదరాబాద్: ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది.

మిగతా 2లో..



# తెలంగాణలో కుంభకోణాల కుంభమేళా జరుగుతోంది

## కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ధ్వజం

**హైదరాబాద్, మే 26 (అక్షరం న్యూస్)** కాంగ్రెస్ వస్తే తెలంగాణలో కుంభకోణాల కుంభమేళా జరుగుతుందని ఎన్నికలకు ఆరు నెలల ముందు నుంచే చెబుతున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు. గల్లీ మే లూటో.. ఢిల్లీ మే బాంటో.. అంటే గల్లీలో దోచుకో.. ఢిల్లీలో ఉండే కాంగ్రెస్ పెద్దలకు ఇచ్చుకో అన్నట్లుగా ఉందన్నారు. ఇవాళ రైతన్నల ధాన్యం నుంచి విద్యార్థుల అన్నం వరకు అన్నింటి మీద కుంభకోణాలకు కాంగ్రెస్ పార్టీ తెరలేపిందని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధాన్యం కొనుగోలులో భారీ కుంభకోణం జరిగిందని సివిల్ సప్లైస్ కార్పొరేషన్

మిగతా 2లో..



# ఫైనల్లో సన్‌రైజర్స్ చిత్తు..


## కోల్‌కతాకు మూడో టైటిల్

చెన్నై : ఐపీఎల్ పదిహేడో సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ విజేతగా నిలిచింది. చెపాక్ స్టేడియం వేదికగా ఏకపక్షంగా జరిగిన ఫైనల్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ను చిత్తుగా ఓడించింది. స్వల్ప ఛేదనలో వెంకటేశ్ అయ్యర్(52 నాటౌట్) మెరుపు హాఫ్ సెంచరీ బాదగా 8 వికెట్లతో గెలుపొందిన కోల్‌కతా సగర్వంగా మూడో టైటిల్ ఖాతాలో వేసు కుంది. తొలుత ఆండ్రూ రస్సెల్(3/19), మిచెల్ స్టార్క్ (2/4) బంతితో బెంబేలెత్తించారు.

మిగతా 2లో..



# మేడిగడ్డ పనులు షురూ



**హైదరాబాద్, మే 26 (అక్షరం న్యూస్)** సాగునీటి రంగంలో ప్రయోగశాలగా మారిన మేడిగడ్డ మరమ్మతుల ప్రక్రియలో మరోకొత్త కోణం ఆవిష్కరణ కానుంది. సమస్యాత్మక 7వ బ్లాక్ పునాదులకు అదనపు శక్తిని అందించేందుకు పునాదుల్లో ఉక్కు ఫలకలను దించేందుకు నీటిపారుదల శాఖ నిర్ణయించింది. ప్రపంచంలోని పలు ఇంజనీరింగ్ సంస్థలతో సంప్రదింపులు జరిపిన ఇరిగేషన్ డిపార్టు మెంట్ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. రెండు ఇంచుల మందంతో తొమ్మిది మీటర్ల లోతులోకి 7వబ్లాక్ చుట్టు పునాదుల్లోకి ఉక్కు ఫలకలను దించితే పునాది పటిష్టంగా ఉండటంతో పాటుగా నీటి ఊటల నియంత్రణ జరగనున్నట్లు నీటిపారుదల శాఖ నిర్ణయించింది.

మిగతా 2లో..

# త్వరలోనే రైతుభరోసా..

## మంత్రి తుమ్మల కీలక అప్‌డేట్



**హైదరాబాద్, మే 26 (అక్షరం న్యూస్)** తెలంగాణలో రైతు పంటపెట్టుబడి సాయాన్ని పెంచుతామని కాంగ్రెస్ ఎన్నికల హామీల్లో పేర్కొంది. రైతుభరోసా కింద ఎకరానికి రూ.15వేలు ఇస్తామని చెప్పింది. కాగా, పంటపెట్టుబడి సాయం ఎప్పటి నుంచి అందిస్తారా అని రైతులు ఎదురు చూస్తున్నారు. తాజాగా రైతుభరోసా రూ.15వేల సాయంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక అప్‌డేట్ ఇచ్చారు. రానున్న వానాకాలం సీజన్ నుంచి రైతు భరోసా అమలు చేస్తామని చెప్పారు. పంట వేసుకున్న రైతులకే దీన్ని వర్తింప చేస్తామని ఆయన మరోసారి స్పష్టంగా చెప్పారు. జూన్‌లో ఎన్నికల కోడ్ ముగియగానే రైతుభరోసాపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు.
దీనికి రైతులు,

మిగతా 2లో..

## మత ప్రాతిపదిక రిజర్వేషన్ల కోసం రాజ్యాంగాన్ని

# తిరగరాస్తారు

## ఇండియా కూటమిపై విరుచుకుపడిన మోదీ

లఖ్‌నవూ: ఇండియా కూటమి అధికారంలోకి వస్తే.. మత ప్రాతిపదిక రిజర్వేషన్ల కోసం రాజ్యాంగాన్ని తిరగరాస్తారని ప్రధాని మోదీ విమర్శించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం పూర్వాంచల్ ప్రాంతంలోని ఘోసిలో జరిగిన లోక్ సభ ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ..
"దేశంలోని మెజారిటీ ప్రజలను ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చాలని ప్రతిపక్ష కూటమి భావిస్తోంది. ప్రతిపక్షాలు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లు తొలగించి ముస్లింలకు ఇచ్చేందుకు

మిగతా 2లో..



# తెలంగాణలో కుంభకోణాల కుంభమేళా జరుగుతోంది

మాజీ చైర్మన్ రవీందర్ సింగ్ 15 రోజుల కిందట మొట్ట మొదటిసారి నిర్దిష్ట ఆరోపణలు చేశారని కేటీఆర్ తెలిపారు. దీనిపై ప్రభుత్వం నుంచి ఏ రకమైన స్పందన కూడా రాలేదన్నారు. వారం కిందట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కూడా ఈ ఆరోపణలను ఆధారాలతో బయటపెట్టారని చెప్పారు. దీనిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గానీ.. సీఎం రేవంత్ రెడ్డి గానీ.. ఈరోజు వరకు ఈ కుంభకోణంపై పెద్దవి విప్పడం లేదని మండిపడ్డారు. అందుకే బీఆర్ఎస్ పార్టీ తరఫున నిర్దిష్టమైన ఆధారాలతో బయటపెడుతున్నామని తెలిపారు.

బీఆర్ఎస్ అంటే స్కీమ్‌లు.. కాంగ్రెస్ అంటే స్కామ్‌లు అని కేటీఆర్ పునరుద్ఘాటించారు. నిజానికి కాంగ్రెస్ అంటేనే స్కాం..గ్రెస్ అని అన్నారు. కాంగ్రెస్ వస్తే తెలంగాణలో కుంభకోణాల కుంభమేళా జరుగుతుందని ఎన్నికలకు ఆరు నెలల ముందు నుంచే చెబుతున్నామని గుర్తు చేశారు. గల్లీ మే లూటో.. ఢిల్లీ మే బాంటో.. అంటే గల్లీలో దోచుకో.. ఢిల్లీలో ఉండే కాంగ్రెస్ పెద్దలకు ఇచ్చుకో అన్నట్లుగా ఉందన్నారు. ఇవాళ రైతన్నల ధాన్యం నుంచి విద్యార్థుల అన్నం వరకు అన్నింటి మీద కుంభకోణాలకు కాంగ్రెస్ పార్టీ తెరలేపిందని అన్నారు. ధాన్యం కొనుగోలు పూర్తికాక.. కొనుగోళ్ల కేంద్రాల వద్ద రైతులు కన్నీళ్లు పెట్టుకుంటే.. ప్రభుత్వం మాత్రం ధాన్యం కొనుగోళ్లపై దృష్టి పెట్టకుండా.. ధాన్యం కుంభకోణంపై దృష్టిపెట్టారని అన్నారు. ముఖ్యమంత్రి పేషీ నుంచి పౌరసరఫరాల డిపార్ట్‌మెంట్ నుంచే ఈ కుంభకోణం జరిగిందని తమకు సమాచారం ఉందన్నారు. ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టడం.. కొంతమంది కాంట్రాక్టర్లకు దోచిపెట్టడం.. వాళ్లు వీళ్లు కలిసి సీక్రెట్‌గా దందా చేసి వెయ్యి కోట్లు కుంభకోణం చేశారని ఆరోపిపంచారు.

రాష్ట్రంలో బీ ట్యాక్స్ అని.. ఆర్ ట్యాక్స్ అని.. ఆర్ఆర్ ట్యాక్స్ అని.. యూ ట్యాక్స్ అని ట్యాక్స్‌ల గురించి వింటున్నామని అన్నారు. ఈ స్కాంలో మాత్రం కేవలం తెలంగాణలోని కాంగ్రెస్ పెద్దలకే కాకుండా ఢిల్లీ పెద్దల దాకా కూడా హస్తం ఉందని తమకు సమాచారం ఉందన్నారు. 1.67 కోట్ల మంది మహిళలకు వంద రోజుల్లో నెలకు రూ.2500 ఇస్తామన్నారు.. రాష్ట్రంలో 46 లక్షల మంది వృద్ధులకు 4వేలు పింఛన్లు ఇస్తామన్నారు.. ఆ ఫైలు కదలడం లేదు.. రైతులకు రైతు భరోసా కింద రూ.15వేలు అన్నారు.. ఆ ఫైలు కదలడం లేదు. సంక్షేమ పథకాలపై మాట ఇచ్చిందో.. ప్రజల జేబులు నింపే పని చేతనైతలేదు గానీ.. కాంగ్రెస్ పెద్దలు మాత్రం తమ జేబులు నింపుకోవడంలో బిజీ బిజీగా ఉన్నారని విమర్శించారు.

# మేడిగడ్డ పనులు షురూ

మరో రెండురోజుల్లో ఉక్కుఫలకల పనులు ప్రారంభం కానున్నట్లు సమాచారం.

మేడిగడ్డ బ్యారేజీ 7వబ్లాక్ పునరుద్ధరణ ప్రభుత్వానికి సవాల్‌గా నిలిచింది. ఒక అడుగు ముందుకు వేస్తే వంద అడుగులు వెనక్కు వేయాల్సి వస్తుంది. నేషనల్ డ్యాంసేఫ్టీఅథారిటీ మధ్యంతర నివేదికను అనుసరించి కుంగిన 7వబ్లాక్ పనులుకొనసాగుతుంటే ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ రాష్ట్ర నీటిపారుదల శాఖ పనుల్లో శాస్త్రీయతను జోడించి ముందుకు వెళ్లుతోంది.

జూన్ మొదటి వారంలోగా 7వబ్లాక్ కింగిన 18,19,20వ పియర్ల మరమ్మతులు పూర్తి కాకుంటే ఇక ఈ బ్లాక్ గోదారమ్మ ఒడిలోకి చేరే ప్రమాదం ఉండటంతో సాధ్యమైనంతవరకు పనుల్లో వేగం పెంచారు. పూణే సెంట్రల్ వాటర్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్తల సూచనలు, నేషనల్ డ్యాంసేఫ్టీ అథారిటీ మధ్యంతర నివేదిక ఆధారంగా పనులు సాగుతున్నప్పటికీ ఊహించని సంఘటనలు చోటు చేసుకోవడంతో ఇంజనీర్లు మేదస్సుకు పదునుపెడుతూ పనుల్లో వేగం పెంచుతున్నారు.

నిషిద్ధ ప్రాంతంగా మేడిగడ్డ

7వబ్లాక్ 20 పియర్ దగ్గర బారీ గొయి ఏర్పడటంతో మరమ్మతులకోసం అనేక జాగ్రతలను నీటిపారుదల శాఖ తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో పరిశోధనలు పూర్తి అయ్యేంతవరకు ఇతరులను, సందర్శకులను, రాజకీయ నాయకులతో పాటు ప్రజలందరినీ మేడిగడ్డ బ్యారేజీ పరిసరాల్లో ప్రభుత్వం నిషేధించింది. గోయిలోపలికి ప్రత్యేక పద్దతిలో విద్యుత్ తరంగాలను పంపించడంతో పాటు శబ్దాలను ఎప్పటికప్పుడు రికార్డు చేసే సెన్సార్లను ఆదివారం గోయిలోలి పంపించారు.

ఈ సెన్సార్లు శబ్దతరంగాలను రికార్డుచేసిభూమిపొరల పటిష్టత,నాణ్యత, భవిష్యత్ ప్రమాదాలను అంచనావేయనుంది. ఈ నేపథ్యంలో మేడిగడ్డ బ్యారేజీలో గోదావరి నది ప్రవాహ సవ్వళ్లు మినహా ఇతర శబ్దాలు వినిపించకుండా జాగ్రతలు తీసుకుంటున్నారు. మేడిగడ్డ బ్యారేజీ తెలంగాణ వైపు పోలీసు ఔట్ పోలీసు స్టేషన్ ఏర్పాటుచేసి డ్రోన్ల పర్యవేక్షణలో ప్రతిక్షణం పర్యవేక్షిస్తున్నారు.

బుధవారంలోగా పరీక్షలు అన్నీ పూర్తిచేసి గోయి ఏర్పడిన ప్రాంతంలో పవర్ ప్రెషర్ గ్రౌటింగ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఇసుక,కంకర,నీరు ఒకప్రత్యేక పద్దతి ద్వారా సమస్యలు ఉత్పన్నమైన భూగర్భంలోనికి పంపించే ప్రక్రియ పవర్ ప్రెషర్ గ్రౌటింగ్ పద్దతి, బ్రహ్మపుత్ర నదిపై నిర్మించిన బ్యారేజీలకు ఈ విధానం వాటినట్లు తెలుస్తోంది.

పునాదుల్లో ఉక్కుఫలక అమరిక సమస్యాత్మకమైన 7వ బ్లాక్ పునాదుల్లో నీటిఊటలను అరికట్టేందుకు, పునాదులకు అదనపు శక్తిని కల్పించేందుకు బ్యారేజీ గేట్లచుట్టు తొమ్మిదిమీటర్ల లోతు నుంచి పైవరకు ఇనుప ఫలకలను దించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మరో రెండు రోజుల్లో ఈ పనులు ప్రారంభం కానున్నాయి.పునాదులకు ఈ ఉక్కు ఫలకలు మరింత శక్తిని ఇవ్వడంతో పాటుగా భవిష్యత్‌లో గోయిలు ఏర్పడే ప్రమాదం ఉండదని నీటిపారుదల నిపుణులుచెప్పారు.

పరిశోధనల ఖర్చు ప్రభుత్వానిదే

కాళేశ్వరం ప్రాజెక్టు అంతర్భాగాలైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల సమస్యలపై పరిశోధనలకు అయ్యే ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకరించింది.నేషనల్ డ్యాంసేఫ్టీ అథారిటీ, పూణ శాస్త్ర వేత్తల పరిశోధన, అవసరమైన డిజైన్లు తదితర ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది.

అయితే మరమ్మతులకు అయ్యే ఖర్చు పూర్తిగా నిర్మాణ సంస్థలు ఎల్ అండ్ టీ, పీఈఎస్, నవయుగ భరించాల్సి ఉంటుందని మరోసారి నీటిపారుదల శాఖ స్పష్టం చేసింది. డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ ముగిసిందని ఎల్ అండ్ టీ చేస్తున్న వాదనలపై న్యాయవిచారణ కమిటీ ఇచ్చే తీర్పుపైనే స్పందించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం మేడిగడ్డ మరమ్మతుల పనులు ఎల్ అండ్ టీ నిర్మాణ సంస్థ చేయిస్తోందని అధికారులు స్పష్టం చేశారు.

# ఫైనల్లో సన్‌రైజర్స్ చిత్తు..

దాంతో ఐపీఎల్ ఫైనల్లోనే అత్యల్ప స్కోర్‌కు హైదరాబాద్ ఆలౌటయ్యింది. అనంతరం ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్(39), వెంకటేశ్ అయ్యర్(52 నాటౌట్)లు సుడిగాలి ఇన్నింగ్స్ ఆడారు. దాంతో, ఐపీఎల్ ఫైనల్ చరిత్రలోనే లో స్కోరింగ్ నమోదైన మ్యాచ్‌లో కోల్‌కతా జయభేరి మోగించింది. గౌతం గంభీర్(%+ఖఝ్ఖఎ +ఖఎఏ్ట్రఅతీ%) కెప్టెన్సీలో 2012, 2014లో టైటిల్ గెలిచిన కోల్‌కతా ఇప్పుడు అతడు మెంటార్‌గా రాగానే చాంపియన్‌గా నిలవడం విశేషం.

పదిహేడో సీజన్‌లో ఎన్నో ఉత్కంఠ పోరాటాలు.. ఆఖరి ఓవర్ థ్రిల్లర్ చూశాం. దాంతో, ఫైనల్ మ్యాచ్ అనగానే పవర్ హిట్టర్ల విధ్వంసం ఆఖరి ఓవర్ ఉత్కంఠ.. రికార్డు ఛేజింగ్ ఉంటాయనుకున్న అభిమానులకు నిరాశే మిగిలింది. చెపాక్ స్టేడియంలో కోల్‌కతా బౌలర్లు రికార్డు బ్రేకర్ సన్‌రైజర్స్ జట్టును ఓ ఆట ఆడుకున్నారు. దాంతో, హైదరాబాద్ 113 పరుగులకే కుప్పకూలింది.

గుర్బాజ్, అయ్యర్ వీరకొట్టుడు

సన్‌రైజర్స్ నిర్దేశించిన స్వల్ప లక్ష్యాన్ని కోల్‌కతా నైట్ రైడర్స్ ఆడుతూ పాడుతూ ఛేదించింది. రెండో ఓవర్లోనే సునీల్ నరైన్(6) వెనుదిరగడంతో, 11 వద్ద కోల్‌కతా తొలి వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత వచ్చిన వెంకటేశ్ అయ్యర్(52 నాటౌట్) హైదరాబాద్ బౌలర్లపై విరుచుకు పడ్డాడు. భువనేశ్వర్ వేసిన మూడో ఓవర్లో వెంకటేశ్ వరుసగా 4, 6, 6 బాది ఊపు తెచ్చాడు.ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్(39) సైతం బౌండరీలతో హెూరెత్తించాడు. అంతే.. ఆరు ఓవర్లకే కోల్‌కతా స్కోర్ 72కి చేరింది. ఐపీఎల్ ఫైనల్లో పవర్ ప్లేలో అత్యధిక స్కోర్ బాదిన జట్టుగా కేకేఆర్ రికార్డు సాధించింది.

9 ఓవర్లకే వంద

పవర్ ప్లే తర్వాత కూడా గుర్బాజ్, అయ్యర్‌లు జోరు తగ్గించలేదు. షాబాద్ బౌలింగ్‌లో గుర్బాజ్ సిక్సర్ బాదడంతో కోల్‌కతా స్కోర్ వంద దాటింది. ఆ తర్వాత బంతికే గుర్జాబ్ ఎల్బీగా వెనుదిరిగాడు. అప్పటికి కోల్‌కతా విజయానికి మరో 12 రన్స్ కావాలంతే. షాబాజ్ వేసిన 11వ ఓవర్ మూడో బంతికి వెంకటేశ్ సింగిల్ తీశాడు. దాంతో, 8 వికెట్లతో కోల్‌కతా ఘన విజయం సాధించింది. ఐసీసీ ట్రోఫీల కెప్టెన్ కమిన్స్ సారథ్యంలో కప్పు కొట్టాలనుకున్న సన్‌రైజర్స్ ఆశలు అడియాశలయ్యాయి.

కమిన్స్ టాప్ స్కోరర్

పదిహేడో సీజన్ ఫైనల్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు తేలిపోయారు. క్వాలిఫయర్ 1లో ఓటమికి ప్రతీకారంగా కసితీరా కొడతారనుకుంటే చాప చుట్టేశారు. చెపాక్‌లో ఎర్రమట్టి పిచ్‌పై మిచెల్ స్టార్క్(214), ఆండ్రూ రస్సెల్(319)లు చేలరేగడంతో టాప్ గన్స్ అంతా డగౌట్‌కు క్యూ కట్టారు. అభిషేక్ శర్మ(2), ట్రావిస్ హెడ్(0)లు మరోసారి నిరాశపరచగా.. ఎడెన్ మర్క్‌రమ్(20), హెన్రిచ్ క్లాసెన్(16)లు ఫర్వాలేదనిపించారు. చివర్లో కెప్టెన్ ప్యాట్ కమిన్స్(24) ధనాధన్ ఆడి జట్టు స్కోర్ 100 దాటించాడు. రస్సెల్ వేసిన 19వ ఓవర్లో కమిన్స్ ఔట్ కావడంతో 113 పరుగులకే సన్‌రైజర్స్ ఆలౌటయ్యింది.ట

# ఆరు ప్రాజెక్టులపై రెరా కొరడా.. కంపెనీలకు షోకాజ్ నోటీసులు

**హైదరాబాద్, మే 26 (అక్షరం న్యూస్)**

రేరా నిబంధనలు ఉల్లంఘించిన పలు రియల్ ఎస్టేట్ కంపెనీలకు షోకాజు నోటీసులు జారీ చేశారు. ఆరు కంపెనీలు రేరా అనుమతులు లేకుండా అక్రమాలకు పాల్పడుతున్నట్లుగా గుర్తించారు. మియాపూర్ ప్రజ్ఞ ఎకోస్పెన్, చింతల్‌కుంట శ్రీ సిద్ధి వినాయక ప్రాపర్టీ డెవలపర్స్, కొండాపూర్ నార్త్ ఈస్ట్ హెబిటీషన్స్, సంగారెడ్డి జిల్లా వి.ఆర్. ప్రమోటర్స్ అండ్ డెవలపర్స్, కెపిహెచ్‌బీ కాలనీ ఇన్వెస్టు ఇన్ ఫ్రా ప్రోజెక్టు, కొంపల్లి భారతి లేక్యూ టవర్ బిల్డర్స్ రేరా నిబంధనలు ఉల్లంఘించినందున 15 రోజుల లోగా సంజాయిషి సమర్పించాలని ఆదేశిస్తూ షోకాజు నోటీసులు జారీ చేసినట్టు రెరా అథారిటి పేర్కొంది.

రియల్ ఎస్టేట్ కంపెనీలకు జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ, యూడీఏ, టీజీఐఐసీ, ఇతర స్థానిక సంస్థల అనుమతులతో పాటు రెరా రిజిస్ట్రేషన్ ఉంటేనే కొనుగోలుదారులకు భద్రత, భరోసా చేకూరుతుందని రేరె తెలిపింది. ఇల్లు, ఫ్లాట్ కొనాలి అనుకునే వారు రేరా రిజిష్టర్డు ప్రాజెక్టులలో మాత్రమే కొనుగోలు చేయాలని రెరా అథారిటి కొనుగోలు దారులకు సూచించింది.

ప్రీలాంచ్ ఆఫర్లను నమ్మి రెరా రిజిస్ట్రేషన్ లేని ప్రాజెక్టులలో కొని మోసపోరాదని రెరా అథారిటి విజ్ఞప్తి చేసింది. రేరా రిజిస్ట్రేషన్ పొందకుండా, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ, యూడీఏ, టీజీఐఐసీ, ఇతర స్థానిక సంస్థల అనుమతులు లేకుండా వ్యాపార ప్రకటనలు జారిచేయడం, మార్కెటింగ్‌కు పాల్పడటం రేరా చట్ట రీత్యా నేరమని అథారిటి స్పష్టం చేసింది.

కొనుగోలు చేసే ముందు ఆయా ప్రాజెక్టులు, కంపెనీల నేపథ్యం తెలుసుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. రేరా అనుమతి పొందినవి, ఆయా ప్రాజెక్టుల పూర్తి వివరాలు, ప్రమోటర్ పేరు, చిరునామా, ఇతర అన్ని వివరాలు రేరా వెబ్ సైటులో అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. బాధ్యతగా పరిశీలించుకుని మోసాలకు గురికాకుండా కొనుగోలు చేసుకోవాలని రేరా స్పష్టం చేసింది.

ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు.. ఎవరైనా ఫిర్యాదు చేయొచ్చు

రియల్ ఎస్టేట్ కంపెనీలు రేరా నిబంధనలు ఉల్లంఘించినచో వెంటనే రేరాను సంప్రదించాలని సూచించింది. వాట్సప్ నెం: 9000006301, ఫోన్ నెంబరు: 040-29394972తో పాటు మెయిల్ ద్వారా తగు డాక్యుమెంటరి ఆధారాలతో ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చునని పేర్కొంది. వాటిని పరిశీలించి రేరా నిబంధనల ఉల్లంఘనల సెక్షను 59 ప్రకారం అపరాధ రుసుము విధించడంతో పాటు చట్టరీత్య తగు చర్యలు తీసుకుంటామని అథారిటి స్పష్టం చేసింది.

అంతేగాకుండా రెవెన్యూ రికవరీ యాక్టు ప్రకారం చర్యలు తీసుకునేందుకు సంభందిత జిల్లా కలెక్టర్లకు సిఫారసు చేయడం జరుగుతుందని, అదేవిధంగా లోకల్ అథారిటి పరిధికి వచ్చినచో క్షేత్రస్థాయిలో చర్యలకై సిఫారసు చేయడం జరుగుతుందని రేరా అథారిటి తెలిపింది.

రూ. 30.99 కోట్ల ఫైన్.. రూ. 13.70 కోట్లు రికవరీ

రేరా అథారిటి పూర్తి స్థాయిలో ఏర్పడిన 11 నెలల కాలంలోనే 2338 ప్రాజెక్టుల రిజిస్ట్రేషన్ పూర్తి చేయడంతో పాటు ఫామ్ఎమ్ ద్వారా అందిన దాదాపు 210 ఫిర్యాదులకు తీర్పులు జారీ చేయడం జరిగిందని అథారిటి తెలిపింది.




ఇప్పటి వరకు 8270 ప్రాజెక్టులకు రిజిస్ట్రేషన్లు జారీ చేసినట్లు అథారిటి వెల్లడించింది.

అదేవిధంగా 918 ప్రాజెక్టులు రేరా నిబంధనలు అత్రిక్రమించినట్లు గుర్తించి 30 కోట్ల 99 లక్షల 12 వేల 963 రూపాయలు అపరాధ రుసుముగా విధించినట్లు అథారిటి స్పష్టం చేసింది. అందులో 13 కోట్ల 70 లక్షల 8 వేల 925 రూపాయలు రికవరి చేసినట్లు అథారిటి పేర్కొంది. రేరా నిబంధనలు ఉల్లంఘించిన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను రేరా ఎంతమాత్రం ఉపేక్షించబోదని, రియల్ రంగంలో మోసాలకు అట్టుకట్ట వేసి కొనుగోలు దారుల ప్రయోజనాలను కాపాడేందుకు రేరా చట్టం పాటు -పడుతుందని అథారిటి వెల్లడించింది.

# తెలంగాణలో భారీ వర్షాలు..

యజమాని మల్లేశ్ (40), అతని కూతురు అనూష (10), కూలీలు చెన్నమ్మ, రాము మృతి చెందారు. కూలీలు చెన్నమ్మ, రాము స్వస్థలం పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు చోటు చేసుకున్నాయి. మృతదేహాలను జిల్లా ఆసుపత్రికి తరలించారు. అలాగే, తెలకపల్లిలో పిడుగుపాటుకు ఓ బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. నందివడ్డెమాన్ గ్రామంలోనూ ఓ వ్యక్తి మృతి చెందాడు. మరో వైపు నాగర్‌కర్నూల్, పాలెం, బిజినేపల్లి, తిమ్మాజిపేట, చెన్నపురావుపల్లి, కల్వకుర్తి, పదర, పెద్దూరు, తూడుకుర్తిలాంటి పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి.ఇదిలా ఉండగా.. కీసరలో ఈదురుగాలులకు చెట్లకొమ్మలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందారు. తిమ్మాయిపల్లి నుంచి షామీర్‌పేట వెళ్లేదారిలో చెట్టు విరిగిపడింది. దాంతో రాంరెడ్డి, ధనుంజయరెడ్డి అనే ఇద్దరు మృతి చెందారు. రాంరెడ్డి సంఘటనా స్థలంలోనే ప్రాణాలు విడువగా.. చికిత్స పొందుతూ ధనుంజయరెడ్డి కన్నుమూశాడు. మృతుల స్వస్థలం యాదాద్రి జిల్లా బొమ్మల రామారంగా గుర్తించారు. సిద్దిపేట జిల్లాల్లోనూ వర్షాలకు గోడకూలి మరో ఇద్దరు ప్రాణాలు వదిలారు. ములుగు మండలం క్షీరసాగర్‌లో కోళ్లఫారం కోడకూలింది. ఇదే ఘటనలో మరో ముగ్గురికి గాయాలయ్యాయి.

# త్వరలోనే రైతుభరోసా..

రైతు సంఘాల నాయకులను ఆహ్వానించి అభిప్రాయాలు తీసుకుంటామని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. శాసనసభలో, మంత్రి మండలిలో చర్చించి పథకం అమలు చేస్తామని చెప్పారు. కౌలుదార్లు సాగు చేస్తే వారికే నిధులు ఇస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

రుణమాఫీపై క్లారిటీ..

గత ప్రభుత్వం రూ.లక్ష మాఫీయే సరిగ్గా అమలు చేయలేకపోయిందని మంత్రి తుమ్మల విమర్శలు చేశారు. ఇప్పుడు తాము రూ.2లక్షల రుణమాఫీని కచ్చితంగా అమలు చేస్తామన్నారు. ఒకే దఫాలో మొత్తం రుణమాఫీ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారనీ.. ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.రాష్ట్రంలో రైతులు తీసుకున్న రూ.2లక్షల లోపు పంట రుణాలపై వాస్తవ గణాంకాలు ఇవ్వాలని బ్యాంకులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని మంత్రి తుమ్మల చెప్పారు. అంతేకాకుండా అకాల వర్షాలు, వరదలతో పంట దెబ్బతిన్న రైతులను ఆదుకునేలా పంటబీమా పథకం ఉంటుందని మంత్రి తుమ్మల అన్నారు.

## గుట్కా, పాన్ మసాలాపై నిషేధం

**హైదరాబాద్, మే 26 (అక్షరం న్యూస్)**

పొగాకు, నికోటిన్ కలిగిన గుట్కా, పాన్ మసాలా తయారీ, నిల్వ, సరఫరా, రవాణా, అమ్మకంపై నిషేధం విధిస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఉత్తర్వులు ఇచ్చారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. శుక్రవారం, మే 24 నుండి ఒక సంవత్సరం పాటు ఆర్డర్ అమలులో ఉంటుందని డిపార్ట్‌మెంట్ తెలిపింది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్‌కు సర్వం సిద్ధం

ఈ నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ఏర్పాట్లను అధికారులు పూర్తిచేశారు. అన్ని జిల్లా కేంద్రాల్లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటుచేసి సిబ్బందికి 32 రకాల పోలింగ్ సామాగ్రిని అందజేస్తున్నారు. పోలింగ్ స్టేషన్లకు జంబో, మిని బ్యాలెట్ బాక్స్‌లను తరలిస్తున్నారు. సాయంత్రంలోగా వారికి కేటాయించిన కేంద్రాలకు సిబ్బంది చేరుకోనున్నారు.సోమవారం ఉదయం 6 గంటలకు పోలింగ్ ఏజెంట్లను నియమించుకుని మాక్ పోలింగ్ నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభిస్తారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేశారు. పోలింగ్ ముగిసిన తర్వాత అన్ని బ్యాలెట్ బాక్సులు నల్లగొండలోని దుప్పలపల్లి వేర్ హౌసింగ్ గౌడన్స్‌కు చేరుకోనున్నాయి. జూన్ 5న ఓట్లను లెక్కిస్తారు.

### మత ప్రాతిపదిక రిజర్వేషన్ల కోసం రాజ్యాంగాన్ని

# తిరగరాస్తారు

ప్రయత్నిస్తున్నాయి. ఇండి కూటమి వివిధ కులాలు తమను తాము కొట్టుకునేలా చేస్తోంది. కూటమిలో భాగస్వామ్యం అయిన సమాజ్‌వాదీ పార్టీ పూర్వాంచల్‌ని మాఫియా, పేదరికానికి అడ్డగా మార్చింది. కులాలు బలహీనంగా మారేందుకు ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారు. తొలుత ఇండియా కూటమి నేతలు రాజ్యాంగాన్ని మారుస్తారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు అంటూ చట్టం తీసుకువస్తారు. ఆ తరువాత ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చే రిజర్వేషన్లను తొలగిస్తారు. చివరకు ముస్లింలకు రిజర్వేషన్లను కట్టబెడతారు. రాత్రికి రాత్రే ముస్లిం కులాలను ఓబీసీలుగా ప్రకటిస్తున్నారు. ఇటీవల కలకత్తా హైకోర్టు 77 ముస్లిం కులాలకు ఇచ్చిన ఓబీసీ రిజర్వేషన్లను తిరస్కరించింది.

కాంగ్రెస్ పార్టీ విద్యా సంస్థలను మైనారిటీ సంస్థలుగా ప్రకటించింది. అక్కడ ముస్లింలకు రిజర్వేషన్ కల్పించింది. 2014కు ముందు పాఠశాలలు, కళాశాలలు, యూనివర్శిటీలను మైనారిటీ సంస్థలుగా ప్రకటించాలని రాత్రికి రాత్రే చట్టాన్ని తెచ్చింది. వేలాది విద్యాసంస్థలను మైనారిటీ సంస్థలుగా ప్రకటించింది. దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనులకు ఇంతకంటే పెద్ద ద్రోహం ఏముంటుంది? భారత్‌లో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలను ప్రపంచం మొత్తం గమనిస్తోంది. భారతదేశం ఎంత శక్తివంతమైన ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే అంతటి బలమైన ప్రధానిని పొందుతారు. ఆ ప్రతిధ్వని ప్రపంచంలోని అన్ని దేశాలకు వినిపిస్తుంది" అని మోదీ పేర్కొన్నారు.ఆయన ఎన్డీఏ అభ్యర్థులు పోటీ చేస్తున్న ఘోసి, బల్లియా, సేలంపూర్‌లలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ స్థానాల్లో జూన్ 1న పోలింగ్ జరగనుంది.

# తహసీల్దార్ నుంచి ఐఏఎస్ దాకా భారీగా బదిలీలు..

హైదరాబాద్ : ఎన్నికలు పూర్తవ్వడంతో ఇప్పుడు పూర్తిస్థాయిలో పరిపాలనపై దృష్టి సారించిన సీఎం రేవంత్‌రెడ్డి.. ప్రభుత్వ శాఖల్లో సుదీర్ఘకాలంగా ఒకేచోట పాతుకుపోయిన వారికి స్థానచలనం కలిగించనున్నారా? ఆ స్థానాల్లో సమర్థులైన అధికారులను నియమిస్తారా? ఇందుకోసం పాలనాయంత్రాంగంలో తహసీల్దార్ మొదలు సీనియర్ ఐఏఎస్ అధికారి దాకా అన్ని స్థాయిల్లో భారీ బదిలీలకు కసరత్తు జరుగుతోందా? ఈ ప్రశ్నలకు అత్యంత విశ్వసనీయవర్గాలు ఔననే చెబుతున్నాయి. జూన్ 4న లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ పూర్తవ్వగానే, ఆరవ తేదీన కోడ్ ముగుస్తుంది. జూన్ 6వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ప్రభుత్వ యంత్రాంగంలో భారీ ప్రక్షాళన ఉంటుందని.. వరుసగా బదిలీల ఉత్తర్వులు వెలువడతాయని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి.

అవినీతిపై ఫోకస్..!

రేవంత్ సర్కారు అధికారంలోకి రాగానే.. అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ)ని బలోపేతం చేసింది. ఆ శాఖలో సమర్థులైన అధికారులతోపాటు.. కోర్టుల్లో కేసులు బలంగా నిలబడి, నిందితులకు శిక్షపడేలా పకడ్బందీ చార్జ్‌షీట్లు రూపొందించే సిబ్బంది, నిందితులు బెయిల్ పిటిషన్‌తో కోర్టులను ఆశ్రయిస్తే.. శక్తిమంతమైన కౌంటర్ వేసే సామర్థ్యమున్న సిబ్బందిని ఏసీబీకి తీసుకొచ్చింది.

దాంతో.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది మొదలు.. అవినీతి అధికారులపై దాడులు పెరిగాయి. ఆదాయానికి మించి ఆస్తులున్న అధికారుల అరెస్టులు కూడా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో.. కొన్ని శాఖల్లో ఉన్నతాధికారులు మొదలు మధ్యస్థాయి అధికారులను బదిలీ చేయాలని రేవంత్ సర్కారు నిశ్చయించినట్లు తెలుస్తోంది.

సుదీర్ఘకాలం ఒకేచోట ఉన్నవారు..

గత ప్రభుత్వ హయాంలో పలుమార్లు బదిలీలు జరిగినా.. ఒకేచోట తిష్టవేసిన వారిపై సర్కారు ఇప్పుడు దృష్టిసారించింది. కొత్త జిల్లాల విభజన సమయంలోనూ 'ఆర్డర్ టు సర్వ్' కింద సర్దుబాట్లు జరిగినా.. కొందరు ఒకేచోట ఉండిపోయారని గుర్తించింది. నిబంధనల ప్రకారం రెండేళ్లకు మించి ఒకేచోట పనిచేసేవారిని బదిలీ చేయాలి.

ఈ క్రమంలో.. ఆర్థిక, రెవెన్యూ, పోలీసు, వైద్య ఆరోగ్యం, పురపాలక-పట్టణాభివృద్ధి, వ్యవసాయం, విద్యుత్తు, పంచాయతీరాజ్, రోడ్లు-భవనాలు, రవాణా.. ఇలా అన్ని శాఖల్లో బదిలీలు చేపట్టేందుకు సర్కారు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఒకరిద్దరు కీలక ఐఏఎస్ అధికారులను, పెద్ద సంఖ్యలో ఐపీఎసలను బదిలీ చేయనున్నట్లు సమాచారం.

పోలీసు శాఖలో ఇన్‌స్పెక్టర్లు మొదలు ఎస్పీల దాకా.. రెవెన్యూ శాఖలో తహసీల్దార్ మొదలు.. ఆర్‌డీవో, డీఆర్‌వో, కలెక్టర్ వరకూ బదిలీలు ఉంటాయని స్పష్టమవుతోంది.

అటు.. పంచాయతీరాజ్ శాఖలో ఎక్స్‌టెన్షన్ అధికారులతోపాటు.. డివిజనల్ పంచాయతీ ఆఫీసర్లు, జిల్లా పంచాయతీ ఆఫీసర్లు(డీపీవో), జిల్లా పరిషత్ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్లకు స్థానచలనం తప్పదని తెలుస్తోంది. మరోవైపు.. స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖలో కొంత మంది సబ్-రిజిస్ట్రార్లు, జిల్లా రిజిస్ట్రార్లు, డీఐజీలను బదిలీ చేయనుంది.

# స్పీడ్‌గా ధాన్యం కొనుగోలు నడుస్తుంది...

## ప్రెస్‌మీట్‌లో కాంగ్రెస్ నేతలు

**మెదక్ బ్యూరో, నర్సాపూర్, మే26(అక్షరం న్యూస్):**

జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు స్పీడ్ గా సాగుతున్నాయని, నర్సాపూర్ క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజి రెడ్డి ఇరువురు... మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతో పనిచేస్తుందని అన్నారు. గత సీజన్ కంటే వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుంది. ఇక్కడ పండించిన ధాన్యాన్ని మహబూబ్ నగర్, నిజామాబాద్ జిల్లాలకు పంపిస్తున్నామని అన్నారు. గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం రైస్ మిల్లలు కుమ్మక్కయి రైతులను మోసం చేస్తు గని బ్యాగుల, సుతిళ్లు, అమలి, ధాన్యం తరలింపులో కూడా బ్రోకరిజం చేస్తు రైతు నుండి డబ్బులు వసూలు చేశారు అని అన్నారు. వర్షం కారణంగా తడిసిన ధాన్యని కుడా చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుంది అన్నారు.మాజీ మంత్రి హరీష్ రావు,స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డి వాస్తవాలను తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీనీ విమర్శించే నైతికత వారికి లేదన్నారు. వానాకాలం సీజన్ నుంచే పంట సాగు చేస్తున్న రైతులకు 'రైతు భరోసా' అమలు చేయడం జరుగుతుందని అన్నారు. జులైలో ఎకరానికి 75 వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తామన్నారు. ఆగస్టు 15లోపు రు.2లక్షల రుణమాఫీ కచ్చితంగా చేస్తామని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి రాష్ట్ర నాయకులు కర్ణకార్ రెడ్డి,సుహాసిని రెడ్డి, నర్సాపూర్ ఎం పిపి జ్యోతి సురేష్ నాయక్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా నర్సాపూర్ మాజీ ఎం పిపి శ్రీనివాస్ గౌడ్,నవీన్ గుప్తా, వెంకట్ రెడ్డి, వేణుగోపాల్



రెడ్డి, గంగాధర్, నర్సాపూర్ మండలం ఒబిసిసెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నర్సాపూర్ మండలం మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్,శివ్వంపేట్ మండలం యుత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింహ చారి, దెవిసింగ్,మోహన్ దాస్,యుత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప కులాలను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

### కోర్టు తీర్పును అంగీకరించని మమతా బెనర్జీ వైఖరికి నిరసన వ్యక్తం చేసిన బిజెపి ఎంపీ అభ్యర్థి గోమస

### విదేశీ రోహింగ్యాలకు ఓటు బ్యాంకు కల్పించడం హీనమైన చర్య

**పెద్దపల్లి టౌన్ మే 26 అక్షరం న్యూస్**

ఓబీసీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పెద్దపల్లి పట్టణంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లో మమత బెనర్జీ 2010 నుండి తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసం పక్క దేశాల నుండి వలస వచ్చిన రోహింగ ముస్లింలకు అక్రమంగా రాజ్యాంగంలో అంబేద్కర్ కల్పించిన కుల హక్కులను కాలరాస్తూ ఓబీసీ సర్టిఫికెట్ లు ఇస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ఓబీసీ కోటలో ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని ఈ చర్యను నిరసిస్తూ పశ్చిమబెంగాల్ ఓబిసి సంఘాలు హైకోర్టును సంప్రదించగా ఆ రాష్ట్ర కలకత్తా హైకోర్టు మమతా బెనర్జీ తీసుకు వచ్చినటువంటి ఓబీసీ కేటగిరీలో చేర్చిన మైనార్టీలకు సంబంధించిన సర్టిఫికెట్లు రద్దు చేయడం జరిగిందని కానీ మమత బెనర్జీ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ముస్లిం మైనార్టీల కోసమే హైకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా హైకోర్టు తీర్పును ధిక్కరించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని అన్నారు అలాగే కలకత్తా హైకోర్టు ఇచ్చిన తీర్పును మేము స్వాగతిస్తున్నాం అని తెలిపారు ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్ ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు పడాల శ్రీధర్ కౌన్సిలర్ రాజం




మహంత కృష్ణ రాజన్న పటేల్ పెంజార్ల రాకేష్ వేల్పుల రమేష్ అశోక్ పిట్ట వినయ్ కుక్క వంశీ మధుకర్ రమేష్ కుమారస్వామి సంపత్ వేణు సతీష్ రాజేందర్ పలువురు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో పునప్రారంభానికి ముందే మరమ్మతులు, మౌలిక సదుపాయాలు కల్పించాలి

### ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలకు నిధులు కేటాయింపులు చేసి అభివృద్ధి పరచాలి

### ఏఐవైఎఫ్ జిల్లా సమితి డిమాండ్



**సూర్యాపేట/నేరేడుచర్ల/మే 26 /(అక్షరంన్యూస్):-**

2024-25 విద్యా సంవత్సరానికిగాను జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు, మౌలిక సదుపాయాలు కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్), సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం నాడు ఆయన నేరేడుచర్లలో పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలు అనేక సమస్యలతో తాండవిస్తున్నాయని, ప్రధానంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు భయానకంగా ఉన్నాయని, కలుషిత నీటితో విద్యార్థులు అనారోగ్యం బారిన పడే ప్రమాధమున్నదని, బాలికల మరుగుదొడ్లకు సరైన సదుపాయాలు కూడా లేవని అన్నారు. పాఠశాలకు చుట్టూ చెత్తాచెదారాలతో అపరిశుభ్రంగా ఉన్నాయని,పాఠశాలలో నీటి సమస్య అతి ప్రధాన సమస్యగా ఉందని,తరగతి గదులలో ఉన్న అనేక బెంచ్ లు విరిగి, ఊడిపోయి ఉన్నాయని, తరగతి గదులకు ఎలాంటి భద్రతా లేకుండా పోయాయని ఆయన అన్నారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల మరమ్మత్తులకు , మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉన్నందున.. వేసవి సెలవులు పూర్తయ్యే లోపుగా ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మత్తులను పూర్తి చేస్తే 2024 విద్యా సంవత్సరానికి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థలకు పూర్తి స్థాయిలో వసతులు కల్పించడం ద్వారా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షితులను చేయవచ్చన్నారు. రాష్ట్రంలో 26,092 ప్రభుత్వ బడులు ఉండగా గత ప్రభుత్వం వాటి అభివృద్ధి కోసం మొదటి విడతలో 9153 రూ.3,497.62 కోట్లను, రెండో విడతలో స్కూళ్లకు 9.123 పాఠశాలలకు రూ.2516.45 కోట్లను, మూడో విడతలో 7819 పాఠశాలలకు రూ. 1275.48 కోట్లను కేటాయింపులు చేశారన్నారు. అందులో మొదటి విడతలో భాగంగా 9153 పాఠశాలలకు రూ. 3497.62 కోట్లను కేటాయించారన్నారు. పనులను ప్రారంభించిన వాటిలో సుమారు 1200 స్కూల్స్ లో పనులు పూర్తికాగా వాటిని గత ఏడాది ప్రారంభించారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను గుర్తించి, అంశాల వారీగా ఎంపిక చేసి ఆయా పనులను పూర్తి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## శ్రీ భూ, నీలాసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవములలు




**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ మే 26 అక్షరం న్యూస్/**

ఈ నెల 27,28వ తేదీ లోనిర్వహించనున్న సందర్భంగా మన నర్సంపేట %మీలా% దొంతి మాధవ రెడ్డి ని కలిసి బ్రహ్మోత్సవములకు ఆహ్వానించడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే మాధవ రెడ్డి మాట్లాడుతూ బుధరావుపేట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి కోసం తామె ఎల్లప్పుడూ కృషి చేస్తామని అందరూ కలిసికట్టుతో ఆనందంగాశాంతియుతంగా అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలను జరుపుకోవాలని ఆ స్వామివారి దీవెనలు యావత్ నర్సంపేట నియోజకవర్గం ప్రజల మీద ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతూ జరగబోయే బ్రహ్మోత్సవాలకు హాజరవుతానని అన్నారుఈ కార్యక్రమంలోఖానాపురం కాంగ్రెస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి పసునూరి పులి వెంకన్న కిసాన్ సేల్ అధ్యక్షులు చెడిపాక ఉపేందర్ గ్రామ పార్టీ అధ్యక్షులు లాల్ పాషా మాజీ ఎంపిటిసి లింగిడి వెంకటేశ్వర్లుమారగాని లింగయ్య చాంద్ పాషాగట్ల సుదర్శన్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగినది..

## కోతుల దాడిలో ముగ్గురికి తీవ్ర గాయాలు

**పెద్దపల్లి రూరల్ మే 26 అక్షరం న్యూస్**



పెద్దపల్లి మండలం లో కోతుల బెడద రోజు రోజుకి పెరిగిపోతుంది. అడవులను విడిచి గ్రామీణ ప్రాంతాల్లోకి ప్రవేశిస్తున్నాయి. గ్రామాలను కోతుల ఆవాసాలుగా మార్చుకుంటున్నాయి. ఆకలితో అలమటిస్తూ పల్లె ప్రజలపై దాడులు చేసి వారిని తీవ్రంగా గాయపరుస్తున్నాయి. పంట పొలాలకు నాశనం చేసి రైతులకు తీవ్ర నష్టాలను తెచ్చి పెడుతున్నాయి. ఇవాళ కోతుల దాడిలో ముగ్గురు తీవ్రంగా గాయపడిన ఘటన పెద్దపల్లి మండలం చోటు చేసుకుంది. మండలం లోని కాపులపల్లి గ్రామంలో నల్లపు రాయలింగు, గోపు భూమయ్య ఒంటరిగా వ్యవసాయ పనులకు వెళ్తున్న వారిపై కోతులు ఒక్కసారిగా దాడి చేశాయి. ఈ ఘటనలో ముగ్గురు తీవ్రంగా భయపడ్డారు. స్థానికులు గమనించి కోతులను బెదిరి కొట్టారు. గాయపడిన వారిని స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గ్రామాల్లో కోతుల బెడద ప్రజలకు తీవ్రమైన సమస్యగా మారిందని ప్రజలు పోయారు.

## జియం దంపతులను సన్మానించిన హనుమాన్ దీక్ష పరులు

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 26 అక్షరం న్యూస్ :**

రామగిరి మండలము పన్నూర్ గ్రామ సమీపంలో గల శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయము నందు ఆదివారము మధ్యాహ్నం సుమారు 55 మంది హనుమాన్ దీక్ష పరులకు ఆర్.జీ -3 జీ.ఎం ఎన్.అలివేణి సుధాకర రావు దంపతులు అన్నదానం (బిక్ష ) ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ దీక్ష పరులు జయం దంపతులను షాలోలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యాక్రమంలో పెరుమాండ్ల శ్రీనివాస్, ప్రసాద్, సందీప్,తిరుపతి,రవి, లక్ష్మణ్ లతో పాటు ఇతర హనుమాన్ దీక్షపరులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్ మృతి



**పెద్దపల్లి టౌన్ మే 26 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పురపాలక సంఘం పరిధిలోని నాలుగో వార్డ్ కౌన్సిలర్ కొంతం శ్రీనివాస్ రెడ్డి గుండెపోటుతో ఆదివారం మృతి చెందారు మున్సిపల్ కౌన్సిలర్ మరణించడంతో నాలుగో వార్డ్ లో విషాదఛాయలు అలుముకున్నాయి కౌన్సిలర్ మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం తెలియజేశారు

## రాకేష్ రెడ్డి గెలుపు కోసం బిఆర్ఎస్ ప్రచారం





**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మే26(అక్షరం న్యూస్)**

ఎమ్మెల్సీ గా ఏనుగుల రాకేష్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ మండలం లోని కోమట్లగూడెం గ్రామంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు శనివారం గ్రాడ్యుయేట్ ఓటర్ల ను కలుస్తూ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ... నిరుద్యోగుల ఉద్యోగుల వెరసి ప్రజల సమస్యలపై పూర్తిగా అవగాహన ఉన్న విద్యావంతుడు రాకేష్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలుపించాలని కోరారు ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మండల యూత్ ప్రధాన కార్యదర్శి గోగ్గెల లక్ష్మయ్య చెన్నూరి శ్రీ నివాస్ జనగాం చిరంజీవి సోషల్ మీడియా ఇన్చార్జి జనగం రవి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 26 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004 - 05 లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు అదే పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు ఈ సందర్భంగా వాళ్లకు పాఠాలు బోధించిన గురువులు రాజేశ్వరరావు ధర్మయ్య రమేష్ పద్మలత శోభన్ రాజు మరియు మాజీ సర్పంచ్ గంట పద్మా వెంకటరమణారెడ్డి ఎంపిటిసి కొట్టే సందీప్ మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి లను ఘనంగా సన్మానించారు అనంతరం ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు పూర్వ విద్యార్థులు చిల్పూర్ రాజశేఖర్, రేండ్ల శ్రీనాథ్, ఐతం కుమార్, శ్రావణ్ మెట్టు, వినోద్ కొప్పుల రాము రొడ్డ విజయ్, గండిమంగ శ్రీలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..



## సంధినేని సురేష్ జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

### -కొణతం చిన్న వెంకటరెడ్డి .-బచ్చలకూరి ప్రకాష్.





**సూర్యాపేట/నేరేడుచర్ల/మే26 (అక్షరంన్యూస్):-**

నేరేడుచర్ల విద్యానగర్ లో ఆదివారం విద్యానగర్ యూత్ అధ్యర్యం లో సంధినేని సురేష్ జ్ఞాపకార్థం క్రికెట్క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొనతం వెంకటరెడ్డి మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ కౌన్సిలర్ నాగయ్య పాల్గొనరు . ఈ కార్యక్రమం లో ఆర్.ఎం.పి ఇంజమూరు శ్రీకాంత్ కరీముల్లా డైరెక్టర్లు తాళ్ల సురేష్ రెడ్డి శంకరాచారి పాల్వాయి కృష్ణమూర్తి కట్టా గణేష్ రెడ్డి చింతమల్ల సైదులు పాండు నాయక్ గూగులోతుసైదా నాయక్ పోన్నం సుఖేందర్ గౌడ్ పొన్నం నగేష్ గజ్జల కోటేశ్వరరావు విద్యానగర్ నిర్వాహకులు చిలకరాజు దుర్గాప్రసాద్ మచ్చ రవి సతీష్ అఖిల్ వేణు సాయిరాంసభ్యులు క్రికెట్ టోర్నమెంట్ పోటీ దారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్

### లూప్ లైన్లు పట్టించుకునేది ఎవరు?

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 26 అక్షరం న్యూస్:**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పరిధిలో పల్లె మీది నుండి శ్రీరాంసాగర్ కాలువకు వెళ్లే రహదారిలో ఒక ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. మేకల కొమురయ్య అనే రైతుకు చెందిన పొలం వద్ద 25 కె.వి ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. శ్రీరాంసాగర్ కాలువ ఒడ్డు పక్కన ఉన్న ఈ ట్రాన్స్ఫార్మర్ గద్దె కాస్త ఒక పక్కకు ఒరిగిపోయి ఉంది. గద్దె ఒక పక్కకు ఒరిగిపోవడంతో ట్రాన్స్ఫార్మర్ ఎప్పుడు పడిపోతుందో తెలియదు. ఈ క్రమంలో ట్రాన్స్ఫార్మర్ కు దిగువ భాగంలో రాళ్ల ఉంచి అధికాస్త పడిపోకుండా సపోర్ట్ ఏర్పాటు చేశారు. దీనికి తోడు ఈ ప్రాంతంలో పలు విద్యుత్తు లైన్లు కిందికి వేలాడుతున్నాయి. విద్యుత్ స్తంభాలు కాస్త వంగిపోయి ఉన్నాయి. ఈ మధ్యకాలంలో కోట్లాది రూపాయలతో ఒక కాంట్రాక్టర్ ఈ ప్రాంతంలో మిడిల్ పోల్ లు, లూప్ లైన్లు సరి చేయడానికి రావడం జరిగింది. ఈ పనులు జరుగుతున్నా విషయాన్ని స్థానిక సిబ్బంది దృష్టికి అధికారుల దృష్టికి తీసుకుపోయిన పట్టించుకునే నాధుడు కరువయ్యారు.గత రెండు సంవత్సరాలుగా ప్రమాదకరంగా మారిన ట్రాన్స్ఫార్మర్, వంగిన విద్యుత్ స్తంభాల గురించి కనీసం అధికారులు అయినా ఇప్పుడు పట్టించుకోవాలని రైతుల కోరుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే అధికారులే బాధ్యత వహించవలసి ఉంటుందని తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, ఎంపీటీసీ ధర్మల రాజసంపత్,మాజీ ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి అన్నారు.

## కొమురవెల్లి 'మల్లన్న'ను దర్శించుకున్న భక్తులు




చేర్యాల, మే 26 : కొమురవెలి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రంలో ఆదివారం భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారిని సుమారు 20 వేల మందికి పైగా భక్తులు ఆలయానికి వచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ ఈవో ఏ.బాలాజీ తెలిపారు .శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి మొక్కులు చెల్లించుకున్నారు. రికొందరు భక్తులు స్వామి వారి నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. అలాగే కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో అత్యంత భక్తిశ్రద్ధలతో బోనం తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు రాతిగీరలు వద్ద ప్రదక్షణలు,కోడెల స్థంబం వద్ద కోడెలు కట్టి పూజలు నిర్వహించారు.

## నల్గొండ జిల్లాలో పట్టాలు తప్పిన గూడ్స్ రైలు.. ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిపివేత



గుంటూరు సికింద్రాబాద్ మార్గంలో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. నల్గొండ జిల్లా దామచర్ల మండలం విష్ణుపురం వద్ద గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. దీంతో అధికారులు ఆ మార్గంలో వస్తున్న శబరి ఎక్స్‌ప్రెస్ రైలు మిర్యాలగూడలో నిలిపివేశారు. అలాగే జన్మభూమి ఎక్స్‌ప్రెస్ రైలు పిడుగురాళ్లలో నిలిపివేస్తూ నిర్ణయం తీసుకున్నది. అయితే, గూడ్స్ రైలు పట్టాలు తప్పడానికి కారణాలు తెలియరాలేదు. సమాచారం అందుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ జరుపుతున్నారు. ఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తెలంగాణలో గుట్కా తయారీ, అమ్మకంపై నిషేధం



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆరోగ్యానికి హానికరమైన గుట్కాను నిషేధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గుట్కా తయారీ, అమ్మకాలపై నిషేధం విధిస్తూ ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది మే 24 నుంచి ఏడాది కాలం పాటు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయని స్పష్టం చేశారు. గుట్కా, పాన్ మాసాలలో ఆరోగ్యానికి హాని కలిగించే పొగాకు, నికోటిన్ ఉండడం మూలంగానే వాటిని నిషేధించినట్లు పేర్కొన్నారు. గుట్కాను తయారు చేసినా, నిల్వ ఉంచినా, విక్రయాలు జరిపినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## కెనరా బ్యాంక్ శాఖలో బంగారం గోల్ మాల్!

**రూ.1.44 కోట్ల విలువైన రెండు కిలోల తాకట్టు బంగారం మాయం ?**

**వార్షిక ఆడిట్ లో ఆడిటర్ల గుర్తింపు**

**ఆలస్యంగా వెలుగుచూసిన వైనం**

**నాలుగు రోజుల క్రితమే బ్యాంక్ గోల్డ్ అప్రైజర్ ఉడాయింపు**

**పోలీసులకు ఫిర్యాదు చేసిన బ్యాంక్ ఉన్నతాధికారుల**

మంగపేట, మే 26 : ములుగు జిల్లా మంగపేట మండలంలోని జిల్లా సరిహద్దు ప్రాంతమైన రాజుపేట కెనరా బ్యాంక్ శాఖలో ఖాతాదారులకు చెందిన బంగారం భారీ ఎత్తున గోల్ మాల్ జరిగిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబందించి వివరాలు ఇలా ఉన్నాయి.
రాజుపేట కెనరా బ్యాంక్ శాఖ పరిధిలోని వందలాది మంది రైతులు, వ్యాపారులు తమకున్న వ్యవసాయ, వాణిజ్య, వ్యాపారాల నిమిత్తం బ్యాంకులో తమ బంగారం తాకట్టు పెట్టుకుని రుణాలు తీసుకున్నారు. సుమారు రూ.1.44 కోట్ల విలువ చేసే దాదాపు 2 కిలోల117 గ్రాముల మేర బంగారంను సదరు బ్యాంక్ అప్రైజర్ తన చాకచక్యంతో కొట్టేసినట్లు వెలుగులోకి వచ్చింది. కెనరా బ్యాంకు శాఖలో ఇటీవల వారం రోజులుగా వార్షిక ఆడిట్ జరుగుతున్న క్రమంలో ఖాతాదారులు గత ఏడాది తాకట్టు పెట్టిన బంగారం నిల్వలను తనిఖీ చేస్తున్న ఆడిట్ అధికారులకు సదరు నిల్వలకు తాకట్టు లెక్కలకు ఏమాత్రం పొంతన కుదరకపోవడంతో ఈ విషయాన్ని ఆడిట్ అధికారులు బ్యాంక్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్ళగా%ా% బ్యాంకు మేనేజర్ బ్యాంక్ అప్రైజర్ ను సంప్రదించేందుకు ప్రయత్నం చేయగా, ఆయన అప్పటికే గ్రామం నుంచి కుటుంబంతో సహా ఉడాయించినట్లు తెలుస్తోంది.

ఈ విషయమై రెండు రోజుల క్రితం స్థానిక మంగపేట పోలీసులకు బ్యాంక్ అధికారులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. కాగా సదరు అప్రైజర్ ఏడాదిన్నర కాలంగా నర్సంపేట నుంచి వలస వచ్చి పాలాయిగూడెంలో ఓ ఇల్లు కొనుగోలు చేసి రాజుపేటలో గోల్డ్ షాప్ నిర్వహిస్తూ చుట్టు ప్రక్కల గ్రామస్తులందరినీ మచ్చిక చేసుకొని మర్యాదస్తుడిగా మసలుకొంటూ దొరికిన చోటల్లా ప్రైవేట్ గా అప్పులు తీసుకొని వాటితో పాటు బ్యాంక్ బంగారం నిల్వలతో పరారైయినట్లు తెలుస్తోంది. ఇన్ని రోజులు తాము తాకట్టు పెట్టిన బంగారం బ్యాంకులో ఉందని ప్రశాంతంగా ఉన్న వారు ఈ సంఘటన బయటకు పొక్కడంతో ఆందోళన చెందుతున్నారు.




## భక్తజనంతో పోటెత్తిన రాజన్న ఆలయం

### రూ. 40 లక్షల ఆదాయం



వేములవాడ సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఆదివారం సెలవు దినం కావడంతో మహారాష్ట్ర, కర్ణాటక ,ఆంధ్ర ప్రదేశ్, ఛత్తీస్గడ్ రాష్ట్రాలతో పాటు తెలంగాణలోని 33 జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు రాజన్న క్షేత్రానికి తరలివచ్చారు.తెల్లవారుజామున పవిత్ర స్నానం ఆచరించి స్వామివారి దర్శనం కోసం భక్తులు క్యూ లైన్ లో బారులు తీరారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు సుమారు నాలుగు గంటల పాటు క్యూలైన్లలో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారిని 50 వేల మంది భక్తులు దర్శించుకోగా ఆలయానికి 40 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. ఎండ వేడిమి అధికంగా ఉండడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చలువ పందిల్లు ఏర్పాటు, తాగునీటి పంపిణీ తదితర కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆలయ ఇన్చార్జి ఈవో రామకృష్ణ తెలిపారు.

## సీఎం రేవంత్ ను కలిసిన నందమూరి బాలకృష్ణ



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలుగుదేశం పార్టీ నేత, టాలీవుడ్ సినీ హీరో నందమూరి బాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇవాళ ఉదయం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి ఇంటికి చేరుకున్న బాలకృష్ణ సీఎంకు పుష్పగుచ్ఛం అందించారు.
అనంతరం పలు విషయాలపై చర్చించారు. ఇక బాలకృష్ణతో పాటు బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ట్రస్ట్ సభ్యులు, తదితరులు ఉన్నారు. మరోవైపు సినిమా సంగతులు కూడా ఈ భేటీలో చర్చకు వచ్చినట్లు తెలిసింది. సినిమా రంగం అభివృద్ధి గురించి బాలయ్య బాబు రేవంత్ తో చర్చించారు. ఈ సందర్భంగా బాలయ్య సినిమాల గురించి రేవంత్ ముచ్చటించారు. ఆయన సినిమాలంటే తనకు ఇష్టమని చెప్పినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ ఇద్దరి భేటీకి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.


## ఐటీ దాడులు.. రూ.26 కోట్ల నగదు స్వాధీనం..



నాసిక్‌లోని సురానా జ్యువెలర్స్‌పై యాజమాన్యం వెల్లడించని లావాదేవీలకు ప్రతిస్పందనగా ఇవాళ తెల్లవారుజామున ఆదాయపు పన్ను శాఖ దాడులు ప్రారంభించింది. ఆదాయపన్ను శాఖ అధికారులు జరిపిన దాడుల్లో దాదాపు రూ.26 కోట్ల నగదు, రూ.90 కోట్ల విలువైన లెక్కల్లో చూపని ఆస్తుల పత్రాలు స్వాధీనం చేసుకున్నారు.
ఐటీ శాఖ నగల దుకాణం, యజమాని ఇంటిపై ఏకకాలంలో దాడులు నిర్వహించింది. శనివారం కూడా ఐటీ అధికారుల బృందాలు రోజంతా ఆర్థిక రికార్డులు, లావాదేవీల డేటా, సంబంధిత డాక్యుమెంటేషన్‌ను నిశితంగా పరిశీలించాయి. తాత్కాలికంగా అనుమానాస్పద ఆర్థిక కార్యకలాపాల్లో ఏదైనా వ్యత్యాసాలు లేదా దాచిన లావాదేవీలను వెలికితీసేందుకు అధికారులు సురానా జ్యువెలర్స్, మహాలక్ష్మి బిల్డర్స్ రెండింటి రికార్డులను నిశితంగా సోదాలు చేసింది. ఈ దాడుల్లో భారీగా నగదు, లెక్కల్లో చూపని ఆస్తుల పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మోదీ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు.. నోరు జారిన నితీష్

పాట్నా: ఎన్నికల ప్రచార ఉధృతితో ఆరితేరిన నేతలు కూడా ఒక్కోసారి తడబడుతుంటారు. జేడీయూ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఆదివారంనాడు పాట్నాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో సరిగ్గే ఇలాగే తడబడ్డారు. నరేంద్ర మోదీ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నానని అన్నారు. "దేశవ్యాప్తంగా 400కు పైగా సీట్లలో మేము (ఎన్డీయే) గెలవాలని అనుకుంటున్నాము. నరేంద్ర మోదీ మళ్లీ ముఖ్యమంత్రి కావాలి. అప్పుడే భారతదేశం అభివృద్ధి చెందుతుంది, బీహార్ అభివృద్ధి జరుగుతుంది, ప్రతీదీ జరుగుతుంది" అని నితీష్ అన్నారు.
మోదీ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నట్టు నితీష్ చేసిన వ్యాఖ్యలను వేదికపై ఉన్న పలువురు గుర్తించడంతో వెంటనే నితీష్ సర్దుకున్నారు. నరేంద్ర మోదీ ప్రధానిగా ఉన్నారని, ఆయన అలాగే ముందుకు సాగాలని తాను కోరుకుంటున్నట్టు చెప్పారు. నితీష్ ఇటీవల కూడా ఎన్నికల ప్రచార సభలో పొరపాటున నోరుజారారు. 2020లో మరణించిన రామ్ విలాస్ పాశ్వాన్‌కు ఓటు వేయాలని కోరారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ-జేడీయూ-ఎల్జేపీ కూటమిగా ఏర్పడి బీహార్‌లో పోటీ చేస్తున్నాయి.



## ఓయోలో విగతజీవిగా ఏపీ గవర్నమెంట్ టీచర్.. ఏమైంది..?




హైదరాబాద్, భాగ్యనగరంలోని ఓ లాడ్జీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గవర్నమెంట్ టీచర్ విగతజీవిగా కనిపించారు. ఆయన ఆత్మహత్య చేసుకున్నారా..? లేకుంటే హత్య చేశారా..? అన్నది తెలియట్లేదు. పూర్తి వివరాల్లోకి వెళితే.. నగరంలోని మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. కూకట్‌పల్లి బాలాజీ నగర్‌లో నివాసం ఉంటున్న జయప్రకాష్ నారాయణ (35) ఏపీలోని కడప జిల్లా రాయచోటిలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. సెలవులు కావడంతో రాయచోటి నుంచి హైదరాబాద్ వచ్చారు. అయితే ఏం జరిగిందో తెలియట్లేదు కానీ ఆయన.. శనివారం నుంచి కనిపించట్లేదని కుటుంబ సభ్యులు కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగింది.

నిన్న మిస్సింగ్.. ఇవాళ ఇలా!

నిన్నటి నుంచి కనిపించకుండా పోయిన జయప్రకాష్ ఇవాళ ఓయో లాడ్జీలో విగతజీవిగా కనిపించారు. శనివారం మధ్యాహ్నం మియాపూర్ మదీనాగూడాలోని ఓయో లాడ్జిలో రుమ్ తీసుకున్నట్లు తేలింది. అయితే.. విషం(టాబెట్లు) తీసుకోని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. జయప్రకాష్ ఆత్మహత్య చేసుకున్నాడా..? లేదా హత్యనా..? అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారు. దర్యాప్తులో భాగంగా మొదట కుటుంబ సభ్యులను కూడా విచారించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ ఘటనకు ముందు ఏం జరిగింది..? కుటుంబంలో కానీ.. బయట గానీ ఏమైనా గొడవలు ఉన్నాయా..? అని కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఫైనల్‌గా ఏం తేలుతుందో చూడాలి మరి.

## బంద్‌ను విజయవంతం చేయాలి

### రోడ్డుపై చెట్లను నరికేసిన మావోయిస్టులు




చర్ల: చత్తీస్ గఢ్ రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ఎన్ కౌంటర్లకు నిరసనగా సౌత్ సబ్ జోనల్ బ్యూరోలో సమ్మెను విజయవంతం చేయాలంటూ మావోయిస్టు పార్టీ పేరుతో పలుచోట్ల కరపత్రాలు వెలిశాయి. తెలంగాణ, చత్తీస్ ఘడ్ రాష్ట్ర సరిహద్దు పూసగుప్ప, వద్దిపేట ప్రధాన రహదారిపై ఉన్న లోటెంత వాగు బ్రిడ్జికి ఇరువైపులా భారీ చెట్లను నరికి పడేయడంతో పక్కనే ఉన్న కరెంటు స్తంభాలు విరిగిపోయి వద్దిపేట, పూసగుప్ప బేస్ క్యాంపులకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.
బంద్ ను విజయవంతం చేయాలంటూ మావోయిస్టు పార్టీ పేరుతో పలుచోట్ల కరపత్రాలను రోడ్లపై వదిలారు. అలాగే పాసిస్టు ఆపరేషన్ కాగర్ అణిచివేత కింద బస్తర్ లో జరుగుతున్న మారణకాండలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేయాలంటూ అటవీ ప్రాంతాల్లోని పలు చెట్లకు కరపత్రాలను అంటించారు. చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో జరుగుతున్న బంద్ నేపథ్యంలో మారుమూల దండకారణ్య అటవీ ప్రాంతాల్లోని గిరిజన ప్రజలు ఈ క్షణాన ఏం జరుగుతుందోనని భయోందనళకు గురవుతున్నట్టు తెలిసింది.

## నకిలీ గల్ఫ్ ఏజెంట్ల పై పోలీసులు కొరడా

సిరిసిల్ల : నకిలీ వీసాలు ఇచ్చి విదేశాల్లో ఉద్యోగాల కోసం, ఉపాధి కోసం వెళ్ళే వారిని మోసం చేస్తే పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా మోసాలకు పాల్పడుతున్న నకిలీ గల్ఫ్ ఏజెంట్లపై జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.
నకిలీ ఏజెంట్ లపై మూడు కేసులు నమోదు చేశామని ఆదివారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండలం సారంపెల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ మహబూబ్ (53), రుద్రంగి మండల కేంద్రానికి చెందిన బొండు అంజయ్య (55), గంభీరావుపేట్ మండలం నిర్మాల గ్రామానికి చెందిన ఓరగంటి రాములు (39) లపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నకిలీ గల్ఫ్ ఎజెంట్స్ విజిట్ వీసాల పై జిల్లాలో ఉన్న నిరుద్యోగులని టార్గెట్ చేసి వారి నుండి అధిక మొత్తంలో డబ్బులు తీసుకొని మాయ మాటలు చెప్పి ఇక్కడి నుండి గల్ఫ్ దేశాలకి పంపిస్తారన్నారు.

అక్కడికి అప్పులు చేసి వెల్లిన తరువాత కంపనీ వీసా కాదని తెలిసి దేశం కానీ దేశంలో ఏమి చేయాలో తెలియక అష్ట కష్టాలు పడి స్వదేశానికి తిరుగు ప్రయాణం అవడం లేదా అక్కడే ఏదో చిన్న చితక కూలి పని చేసుకోవడం వంటివి జరుగుతున్నాయని, అయితే ఎవరైతే ఏజెన్సీల లేదా ఏజెంట్ల చేతిలో మోసపోయారో వారు నేరుగా పోలిసులకు పిర్యాదు చేస్తే ఆ పిర్యాదు పై తగిన రీతిలో విచారణ జరిపి నేరం రుజువు అయితే సదరు ఏజెంట్ పై కేసు నమోదు చేయడం జరుగుతుందని, జిల్లాలో గత సంవత్సరం 43 కేసులు, ఈ సంవత్సరం 19 కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. నకిలీ వీసాలు ఇచ్చి విదేశాల్లో ఉద్యోగాల కోసం, ఉపాధి కోసం వెళ్ళే వారిని మోసం చేస్తే సదరు ఏజెన్సీల రద్దు కు సిఫారసు చేయడం తో పాటు వారి పై పీడీ యాక్ట్ పెట్టడం జరుగుతుందన్నారు. విదేశాల్లో ఉద్యోగాల కోసం, ఉపాధి కోసం వెల్లేవారు నకిలి ఏజెంట్లను ఆశ్రయించి మోసపోవద్దని, జిల్లాలో ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు లైసెన్స్ కలిగి ఉన్న ఏజెంట్లను మాత్రమే ఆశ్రయించి, వారి ద్వారానే వీసాలు పొందవలసిందిగా సూచించారు. గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు లైసెన్స్ గల ఏజెంట్ల వివరాలు తెలుసుకునేందుకు పోలీస్ శాఖను సంప్రదించవచ్చని సూచించారు. జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోయిన, విదేశాలకు పంపిస్తామని డబ్బులు తీసుకొని, పాస్ పోర్ట్ తూసుకోని పంపకుండా మోసం చేసిన, నకిలీ గల్ఫ్ ఏజెంట్ల కి సంబంధించిన సమాచారం ఉంటే సమాచారం అందించాలన్నారు.



# ఘనంగా 108 పైలెట్ దినోత్సవం

- అత్యవసర సమయంలో అప్రమత్తతో విధులు.
- విపత్కర పరిస్థితుల్లోనూ సమర్ధవంతంగా సేవలు.
- సలాం పైలెట్.



హుజురాబాద్/శంకరపట్నం/ కరీంనగర్/మే 26(అక్షరం న్యూస్)

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్లో ఆదివారం ఘనంగా 108 పైలెట్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సలీం హాజరయ్యారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూరోడ్డు ప్రమాదం జరిగినా, ప్రసవ సేవలు అవసరమున్నా, ఆత్మహత్యకు యత్నించినా అత్యవసరమైనా మన ముందు క్షణాల్లో ప్రత్యక్షమయ్యే 108 అంబులెన్స్‌లో పైలెట్(డ్రైవర్) పాత్ర కీలకం. విమానాలు నడిపేవారిని పైలెట్ అని పిలుస్తుండగా,మన దేశంలో అంబులెన్స్ నడిపే డ్రైవర్స్‌నూ పైలెట్‌గా సంబోధిస్తూ వారికి సముచిత గౌరవం అందిస్తున్నారు.బాధితులను ఘటనా స్థలం నుంచి దవాఖానకు తీసుకొచ్చే సమయాన్ని గోల్డెన్ అవర్‌గా భావిస్తున్నారు.ఈ సమయంలో పైలెట్ అప్రమత్తంగా లేకపోయినా,అంబులెన్స్ నడుపడంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా భారీ మూల్యం చెల్లించాలి.రోజూ వందలాది మంది బాధితులను 108 వాహనంలో సకాలంలో దవాఖానకు తీసుకొస్తూ ఆపద సమయంలో ప్రత్యక్ష దైవాలుగా 108 పైలెట్లు మారుతున్నారు.ప్రతి క్షణం అప్రమత్తంగా ఉంటూ ఎవ్వరికీ ప్రాణహాని జరగకుండా 108 వాహనాలను సకాలంలో దవాఖానకు చేరుస్తున్న వారి సేవలకు గుర్తే పైలెట్ దినోత్సవం అన్నారు.కొవిడ్ సమయంలో రోగులను, అనుమానితులను దవాఖానకు,ఐసొలేషన్ సెంటర్‌కు తీసుకురావడం 108 సిబ్బంది పాత్ర మరువలేనిది. కొవిడ్ పేషెంట్స్‌ను తీసుకొని హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ వంటి పట్టణాలకు వెళ్లినప్పుడు పైలెట్‌తో పాటు ఈఎంటీలు రోజంతా కుటుంబానికి దూరంగా ఉండాల్సిన పరిస్థితి.కొవిడ్ సమయంలో జాగ్రత్తలు తీసుకున్నా అనారోగ్యానికి గురైనప్పటికీ మెరుగైన తర్వాత వెంటనే మళ్లీ విధుల్లో చేరి వారి కర్తవ్యాన్ని నిర్వహించారు. ఆ దేశంలోని 108 పైలెట్స్ అందరికీ సలాం అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజకుమార్, ఏ ఎఫ్ ఈ శ్రీనివాస్, పైలెట్స్ గోపికృష్ణ, అశోక్ రెడ్డి, రమేష్, సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఉచితంగా హోమియో మందులు పంపిణీ..

- ప్రారంభించిన టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాం నారాయణ
- జనరల్ బోగీలు పెంచాలనే కరపత్రాలు ఆవిష్కరణ..






ఖమ్మం/ తల్లాడ మే 26 (అక్షరంన్యూస్)

ఖమ్మం : జర్నలిస్టులకు ప్రముఖ హోమియో వైద్యులు పరికిపండ్ల అశోక్ ఉచితంగా హోమియో మందులను పంపిణీ చేశారు . ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో టియూడ బ్ల్యూజె(ఐజెయు) ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాం నారాయణ ప్రారంభించారు . అనంతరం రాం నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఉచితంగా హోమియో మందులు పంపిణీ చేయడం అభినందనీయువున్నారు . అనంతరం డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ వడదెబ్బ తగలకుండా జర్నలిస్టు సోదరులకు ఈ మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు . రైలులో ఐదు సాధారణ బోగీల సాధన సమితి జాతీయ కన్వీనర్‌గా తాను జనం కోసం జనరల్ బోగీలు కావాలన్న డిమాండ్‌తో కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి మద్దతు తెలపాలని కోరారు . అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు . అనంతరం జర్నలిస్టులకు హోమియో మందులను పంపిణీ చేశారు . ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మైసా పాపారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజె (ఐజెయూ) రాష్ట్ర నాయుకులు నర్వనేని వెంకట్రావ్ , జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు , ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు , నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు , ఖమ్మం ప్రెస్‌క్లబ్ కోశాధికారి నామా పురుషోత్తం , జర్నలిస్టు నాయుకులు మేడి రమేష్ , పసుపులేటి సత్యనారాయణ , కళ్యాణ్ , మధులత తదితరులు పాల్గొన్నారు .

# విద్యుత్ షాక్ తో తల్లాడ మాజీ ఎంపీపీ కాంపల్లి రాము మృతి..

ఖమ్మం/తల్లాడ మే 26 (అక్షరంన్యూస్)



విద్యుత్ షాక్ తో తల్లాడ మాజీ ఎంపీపీ కాంపల్లి రాము ఆదివారం రాత్రి మృతి చెందారు. నారాయణపురంలోని తన స్వగృహంలో బావి దగ్గర విద్యుత్ మోటార్ కు మరమ్మతులు చేస్తుండగా అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా కావడంతో పక్కనే ఉన్న బావిలో పడి తుది శ్వాస విడిచారు. చుట్టుపక్కల వారు విషయం తెలుసుకొని చూడగా అప్పటికే మృతి చెందారు. రాము 2006 సంవత్సరంలో ఎంపీపీగా పనిచేశారు. ఐదేళ్లపాటు మండల ప్రజలకు సేవలు అందించారు. ఇటీవల కాలంలో తల్లాడ తొలి ఎంపీపీ రాయల శేషగిరిరావు, ప్రస్తుతం తల్లాడ మాజీ ఎంపీపీ రాము మృతి చెందటంతో మండలంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.



# తెలంగాణ కే పామాయిల్ హబ్ గా మారనుంది..









## ఉమ్మడి ఖమ్మం జిల్లా

- బిజెపి ప్రభుత్వం ఇంపోర్ట్ డ్యూటీ తగ్గించడం వల్ల పామాయిల్ గెలలు ధరలు తగ్గాయి...
- మన దేశం పామాయిల్ దిగుమతులు విలువ ప్రతి ఏడాది లక్ష కోట్ల వరకు దిగుమతులు పామాయిల్ సాగు..
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం/తల్లాడ మే 26 (అక్షరంన్యూస్)

గోద్రెజ్ కంపెనీ ఆధ్వర్యంలో

పామాయిల్ సాగు పై అవగాహన సదస్సురఘునాథ పాలెం మండలం బాలపేట లో పామాయిల్ రైతుల సదస్సు లో పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల రైతు సంఘం నేతలు పామాయిల్ రైతులు ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్య శ్యామలం చేయడమే నా రాజకీయ లక్ష్యం,నేను ఏ ప్రభుత్వంలో ఉన్నా రైతాంగం

కోసం పనిచేసా,పామాయిల్ సాగుతో రైతాంగం రాజుగా మార్చాలనేదే నా తపననాడు పూజ్యులు ఎన్టీఆర్ పామాయిల్ తొలి మొక్క నాటారు. తక్కువ పెట్టుబడి తో దీర్ఘకాలిక లాభాలు పామాయిల్ సాగుతోనేరైతులకు డ్రిఫ్ ఇరిగేషన్ సౌకర్యం కల్పిస్తాం, ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ కే పామాయిల్ హబ్ గా మారనుంది,బిజెపి ప్రభుత్వం ఇంపోర్ట్ డ్యూటీ తగ్గించడం వల్ల పామాయిల్ గెలలు ధరలు తగ్గాయి మన దేశం పామాయిల్ దిగుమతులు విలువ ప్రతి ఏడాది లక్ష కోట్ల వరకు దిగుమతులు పామాయిల్ సాగులో అంతర పంటగా కోకో,వక్క,జాజికాయ సాగుతో రైతాంగం కు అదనపు లాభాలు,తెలంగాణ పామాయిల్ సాగులో ఆంధ్ర ప్రదేశ్ ను మించి సాగుకు అవకాశాలు ఉన్నాయి..

# ఎన్నికల ప్రక్రియలో ఓట్ల లెక్కింపు అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి..








**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్**

ఖమ్మం /తల్లాడ మే 26 (అక్షరంన్యూస్)

ఎన్నికల ప్రక్రియలో ఓట్ల లెక్కింపు అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియపై నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో లెక్కింపు సిబ్బందికి ఆదివారం ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ హాజరై, లెక్కింపు సిబ్బందికి విధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 4న జరిగే లోకసభ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఖమ్మం లోకసభ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు కు ఏర్పాట్లు చేసినట్లు ఆయన అన్నారు. ఖమ్మం లోకసభ నియోజకవర్గ పరిధిలో ఓట్ల లెక్కింపుకు 8 హాళ్లు సిద్ధం చేసినట్లు, ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్ కు ఒక హాల్ చొప్పున 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు 7 హాళ్లు, పోస్టల్ బ్యాలెట్ కొరకు లెక్కింపు కొరకు ఒక హాల్ ఏర్పాట్లు చేశామన్నారు. ఒక్కో హాల్లో 14 టేబుళ్ల చొప్పున ఏర్పాటుచేసినట్లు, ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్లో 355 పోలింగ్ కేంద్రాలు వున్నందున 18 టేబుళ్లు ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. అధికారులు, సిబ్బంది సరైన అవగాహనతో సమగ్ర కార్యాచరణతో ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించాలని, కౌంటింగ్ ప్రతిదశలోను అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. కంట్రోల్ యూనిట్ ట్యాగ్ లు పరిశీలించుకోవాలని, ఫారం17-సి లో ఓట్లు, కంట్రోల్ యూనిట్ లో ఓట్లను సరిచూసుకోవాలని అన్నారు. కంట్రోల్ యూనిట్ లో టోటల్, రిజల్ట్ బటన్ లు మాత్రమే వాడాలని, ఏ ఒక్క కంట్రోల్ యూనిట్ లో మెమోరి డిలీట్ చేయడానికి వీలులేదని ఆయన తెలిపారు. పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంలో ఓట్ల లెక్కింపుపై కలెక్టర్ వివరించారు. వివిధ దశల్లో ఎదురయ్యే సమస్యలు, వాటిని పరిష్కరించే విధానాన్ని ఆయన వివరించారు. కౌంటింగ్ హాల్ లో అధికారులు, సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులపై పూర్తిస్థాయి అవగాహన పెంపొందించుకో వాలన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో రో ఇన్‌చార్జిల పాత్ర కీలక మన్నారు. డేటాను సరైన విధంగా పట్టిక రూపంలో పొందుపర చడంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా రౌండ్ల వారీ ఫలితాలు వెల్లడించాలన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో కౌంటింగ్ సిబ్బంది విధులు, నిబంధనలు, కౌంటింగ్ హాళ్లు, పోస్టల్ బ్యాలెట్లు, ఇవిఎం ఓట్ల లెక్కించే విధానం, టేబుళ్ల ఏర్పాటు, చెల్లని ఓట్లు, చెల్లినవి గుర్తించడం, వాటిని వేరు చేయడం, ఫలితాల నివేదిక సిద్ధం చేయడం, బోర్డుపై వెల్లడించడం, అవసరమైన పత్రాలను పూర్తి చేయడం, తిరిగి ఇవిఎం లను సీల్ చేయడం, స్ట్రాంగ్ రూంకి తరలించడం తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణ నోడల్ అధికారులు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, శిక్షణ నోడల్ అధికారి, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, సహాయ శిక్షణ నోడల్ అధికారి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ గోపాల్, కౌంటింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి...

**తెలంగాణ తొలి మలిదశ ఉద్యమ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డిరామకోటంరాజు**



ఖమ్మం/ తల్లాడ మే 26 (అక్షరంన్యూస్)

వరంగల్ - ఖమ్మం - నల్గొండ - గ్రాడ్యుయేట్ కి సంబంధించి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న గారిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పట్టభద్రులందరూ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి డి. రామకోటం రాజు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. నిరుద్యోగులకు రాబోయే కాలంలో అత్యధిక ఉద్యోగ నోటిఫికేషన్లు రాబోతున్నాయని, అదేవిధంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి ప్రమోషన్లు, బదిలీలు, స్పౌజు బదిలీలు, 317 జీవో, కానిస్టేబుల్ మరియు పోలీస్ డిపార్ట్మెంట్ సంబంధించిన సమస్యలన్నీ కూడా సాధ్యమైనంత త్వరలో పరిష్కారం అవుతాయని తెలిపారు.సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పట్టభద్రులందరూ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు.

## వాలీబాల్ విజేతగా కొత్తపల్లి

**బహుమతులు అందజేసిన ఎస్సై రామ్మోహన్**



రాజన్న సిరిసిల్ల/గంభిరావుపెట్/మే 26 (అక్షరం న్యూస్)

క్రీడలతో యువకుల్లో చురుకుదనం పెరుగుతుందని... విద్యాతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని గంభీరావుపేట ఎస్ఐ రాంమోహన్ ఆదివారం క్రీడల ముగింపు సందర్భంగా అన్నారు. గంబీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టూ పీజి స్కూల్ లో జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ సూచనల మేరకు ఎస్ఐ రాంమోహన్ నేతృత్వంలో మండలంలోని అన్ని గ్రామాల యువతకు దోస్తీ మీట్ -2024క్రీడలను నిర్వహిస్తున్నారు. కబడ్డీ, వాలీబాల్ వంటీ క్రీడలను నిర్వహిస్తుండగా ప్రతి గ్రామం నుంచి కబడ్డీ,వాలీబాల్ జట్లుతీసుకోని నిర్వహించారు.చివరి రోజు వాలీబాల్ లో కొత్తపెల్లి,లింగన్నపేట టీములు తలపడగా విజేతగా కొత్తపెల్లి టీం నిలిచింది,కబడ్డీలో కొత్తపెల్లి, లింగన్నపేట టీములు తలపడగా విజేతగా కొత్తపెల్లి టీం నిలిచింది.వీరికి ఎస్ఐ రాంమనోహన్ బహుమతులు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతలూ.. యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దన్నారు.చదువుతో పాటు క్రీడలపై దృష్టిసారించాలన్నారు.పోలీస్ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే యువత మంచిమార్గం వైపు అడుగులు వేస్తూ బంగారు జీవితానికి బాటలు వేసుకోవాలని సూచించారు.ఈ పోటీలలో గెలిచిన టీం లకు జిల్లా స్థాయి లో పోటీలు నిర్వహించబడును.అని అన్నారు ఈ కార్యక్రమంలో సిబ్బంది కలరు.

# ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి..











**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

ఖమ్మం/ తల్లాడ మే 26 (అక్షరంన్యూస్)

ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. వరంగల్ -ఖమ్మం -నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికను పురస్కరించుకొని ఆదివారం స్థానిక ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సిబ్బంది స్వీకరిస్తున్న పోలింగ్ మెటీరియల్ ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పూర్తి పోలింగ్ సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకొని, ఆదివారం రాత్రి పోలింగ్ కేంద్రాలలోనే బస చేయాలని, సోమవారం నాటి పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ జరుగుతుందని ఆయన తెలిపారు. ఉదయం 7.30 గంటల కల్లా పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో జంబో బాక్సుల సీలింగ్ ప్రక్రియ చేపట్టాలన్నారు. జంబో బాక్సు ఖాళీగా ఉన్నట్లు చూపించి, అడ్రస్ ట్యాగ్ చేయాలని, బాక్స్ మూతపెట్టి 2 తాళాలు వేసి, స్టిక్కర్ చేయాలని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రంలో 800 ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు ఉంటే, 2 ఓటింగ్ కాంపార్టుమెంట్ లు ఏర్పాటుచేసుకోవాలని ఆయన తెలిపారు. బాక్సుల సీలింగ్ పై పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. ఓటు సీక్రెసి కి విఘాతం కల్గకూడదని ఆయన తెలిపారు. బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులతో ఎన్నికల నిర్వహణ కావున, జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ఓటర్ ని ఫ్రిస్కింగ్ చేసి, తనిఖీల పిదప అనుమతించాలని ఆయన అన్నారు. జిల్లాలో 118 పోలింగ్ కేంద్రాలు 40 లోకేషన్లలో ఏర్పాటుచేశామన్నారు. 50676 మంది పురుష, 33199 మంది మహిళా, 4 గురు ట్రాన్సజెండర్లు, మొత్తం 83879 మంది పట్టభద్రులు తమ ఓటును వినియోగించుకోనున్నారని ఆయన తెలిపారు. రిజర్వ్ తో కలుపుకుని 129 బ్యాలెట్ బాక్సులు ఎన్నికలకు సిద్ధం చేసినట్లు, 142 మంది పివోలు, 142 మంది ఏపీవోలు, 284 మంది ఓపివోలు పోలింగ్ విధులకు నియమించినట్లు, 15 సెక్టార్ల ఏర్పాటుచేసి, 15 మంది సెక్టార్ అధికారులు నియామకం చేసినట్లు ఆయన అన్నారు. పోలింగ్ పిదప ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన రిసిప్షన్ కేంద్రానికి బ్యాలెట్ బాక్సులు వస్తాయని, అక్కడి నుండి కౌంటింగ్ కొరకు నల్గొండకు ఆర్టీసీ డిజిటి వాహనాల్లో ఎస్కార్ట్ పోలీస్ బందోబస్తు తో చేరుకుంటాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు జి. గణేష్, ఎల్. రాజేందర్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు కె. శ్రీరామ్, మదన్ గోపాల్, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, తహశీల్దార్లు, అధికారులు తదితరులు ఉన్నారు.

# నిరుద్యోగ భారతంలో మరో అంకం



**ఐఐటిల్లో చదివిన వారికే ఉద్యోగాలు నిల్**

**కేంద్రం తీరుతో కానరాని ఉద్యోగాలు**


న్యూఢిల్లీ,మే26అక్షరం న్యూస్

దేశంలో నిరుద్యోగం పెరుగుతున్నా..అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోలేక పోతున్నా బిజెపిలో అంతర్మథనం జరగడం లేదు. ఎందుకిలా అవుతుందో అన్న ఆలోచన చేయడం లేదు. పట్టాలు పట్టుకుని రోడ్డెక్కుతున్న నిరుద్యోగల సంఖ్య ఏటా కోట్లకు చేరుతోంది. తాజా గణాంకాలే ఇందుకు నిదర్శనం. ఘతన వహించిన ప్రధాని మోడీ నిరుద్యోగం గురించి మాట్లాడడం లేదు. ఐఐటిల్లో చదివి పట్టాలు పుచ్చుకున్న వారికే ఉద్యోగాలకు దిక్కులేకుండా పోయింది. ఇక మిగతా కాలేజీల్లో చదివిన వారి సంగతి ఎలా ఉంటుందో వేరుగా చెప్పాల్సిన పనిలేదు. దేశంలో విద్యా సంస్థల్లో ఐఐటిలకు ప్రత్యేక స్థానం ఉంది. ఐఐటిల్లో చదివిన వారికి మంచి ఉద్యోగాలు, లక్షల్లో వేతనాలు ఉంటాయని వింటుంటాం. కానీ, ప్రస్తుతం అందుకు భిన్నమైన పరిస్థితులు వెలుగుచూస్తున్నాయి. దేశంలోని వివిధ ఐఐటిల్లో విద్యనభ్యసిం చిన విద్యార్థుల్లో ఈ ఏడాది దాదాపు 38 శాతం మందికి క్యాంపస్ ఉద్యోగాలు దక్కలేదు. దేశంలో 61 శాతం పోస్ట్ గ్రాడ్యుయేట్లకు ఉద్యోగాలు దక్కలేదు. ఐఐటి కాన్పూర్ పూర్వ విద్యార్థి ధీరజ్సింగ్ సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) ద్వారా సేకరించిన సమాచారంలో పలు ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. ఈ ఏడాది మొత్తం 23 ఐఐటి క్యాంపస్ ల్లో దాదాపు 8 వేల మంది అంటే 38శాతం మందికి ఐఐటి విద్యార్థులకు ఉద్యోగాలు దక్కలేదని తేలింది. 2024లో 21,500 మంది విద్యార్థులు ఉద్యోగాలు కోసం నమోదు చేసుకోగా, కేవలం 13,400 మంది మాత్రమే ఉద్యోగాలు సాధించారు. మిగతా వారు 38 శాతం ఇంకా కొలువుల కోసం అన్వేషిస్తున్నట్లు వెల్లడైంది. రెండేళ్ల క్రితం నాటితో పోలిస్తే ఈ పరిస్థితి దాదాపు రెట్టింపు అయినట్లు ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. పాత తొమ్మిది ఐఐటిల్లో ఈ ఏడాది 16,400 మంది విద్యార్థులు ఉద్యోగాల కోసం నమోదు చేసుకోగా, వారిలో 6,050 మందికి అంటే 37 శాతం మందికి ఇంకా ఉద్యోగాలు దక్కలేదు. కొత్త 14 ఐఐటిల్లో అయితే ఈ పరిస్థితి మరింత క్షీణించింది. 5,100 మంది ఉద్యోగాలు కోసం నమోదు చేసుకోగా, ఇంకా 2,040 మందికి కొలువులు రాలేదని తేలింది. గతేడాది ఖరగ్పూర్ ఐఐటిల్లో 33 శాతం మంది విద్యార్థులకు ఉద్యోగాలు దక్కలేదని ధీరజ్ సింగ్ పేర్కొన్నారు. ఉద్యోగ నియామకాల్లో సంక్షోభ పరిస్థితుల కారణంగా ఇంకా ఉద్యోగాలు రాని విద్యార్థులు ఒత్తిడి, ఆందోళన, నిస్సహాయతతో ఉన్నారని ఆయన తెలిపారు. ఉద్యోగాలురాని విద్యార్థుల సంఖ్య రెట్టింపు కావడం దేశంలోని అత్యుత్తమ ఇంజినీరింగ్ కళాశాలల్లో అనిశ్చిత స్థితిని సూచిస్తుంది. దాదాపు 61 శాతం పోస్ట్గ్రాడ్యుయేట్లు ఇప్పటికీ చోటు చేసుకోలేదు. ఇది ప్రధాన కళాశాలలు, యువ గ్రాడ్యుయేట్లు ఎదుర్కొంటున్న ఎన్నడూ లేని విధంగా ఉద్యోగ సంక్షోభం నెలకొందని ధీరజ్ సింగ్ తెలిపారు. ఐటి ఢిల్లీలో గత ఐదేళ్లలో 22 శాతం మంది విద్యార్థులకు ఉద్యోగాలు దక్కకపోగా, 2024కు వచ్చేసరికి 40 శాతం మందికి అదే పరిస్థితి ఎదురైంది. గత రెండేళ్లలో 600 మందికి ఉద్యోగాలు దక్కలేదు. 2022 నుంచి 2024 వరకు పాత తొమ్మిది ఐఐటిల్లో నమోదు చేసుకున్న విద్యార్థుల సంఖ్య 1.2 రెట్లు పెరగ్గా, ఉద్యోగాలు సాధించనివారి సంఖ్య 2.1 రెట్లు పెరిగింది. అలాగే, నూతన ఐఐటిల్లో నమోదిత విద్యార్థుల సంఖ్య 1.3 రెట్లు పెరిగింది. కానీ ఉద్యోగాలు దక్కని విద్యార్థుల సంఖ్య కూడా 3.8 రెట్లు పెరిగింది. ఈ సంక్షోభం విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. ఈ ఏడాది ఆరుగురు ఐఐటి విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా, అనేక మంది తీవ్రమైన ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలు ఎదుర్కొంటున్నట్లు పలు నివేదికలు పేర్కొంటున్నాయి. ఇది పాలకుల నిర్లక్ష్యం, దూరదృష్టి లోపంగా చూడాలి. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇవ్వడంలో మనం ఎందుకు విఫలం అవుతున్నామో అధ్యయనం చేయాలి. అవసరమైన తక్షణ చర్యలు తీసుకోవాలి.

# "పనస కాయల" చాటున

# అక్రమంగా గంజాయి రవాణా










- గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికడుతున్న జిల్లా పోలీసులు
- అశ్వరావుపేట, భద్రాచలం, అశ్వాపురం మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో భారీ ఎత్తున గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు
- 1,036 కేజీల గంజాయి దాని విలువ రూ.2,58,48,500/-
- గంజాయి రవాణా చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తప్పవు : ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.26/ అక్షరం న్యూస్

గంజాయి రవాణా పద్ధతులు ఎప్పటికప్పుడు మార్చుకుంటూ తెలివి ప్రదర్శిస్తున్న అక్రమార్కులకు అదే స్టైల్లో గంజాయి అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పడిగెత్తేలా చేస్తున్న భద్రాద్రి జిల్లా పోలీసులకు హ్యాట్సాఫ్ చెబుతున్న ప్రజలు. గంజాయి అక్రమ రవాణాను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా పోలీసులు చేస్తున్న తనిఖీలు మంచి ఫలితాలనిస్తోంది. గంజాయి అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందిని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఇందులో భాగంగా శనివారం జిల్లాలోని అశ్వరావుపేట, భద్రాచలం, అశ్వాపురం

మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో సుమారు 1,036 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ రూ.2,58,48,500/- ఉంటుందని అంచనా.

### భద్రాచలం వద్ద " ప్లై" ఉడ్ షీట్స్ మాటున హైదరాబాద్ కు గంజాయి రవాణా

భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని కూనవరం రోడ్డులో ఆర్టీఏ ఆఫీస్ ఎదురుగా భద్రాచలం ఎస్సై విజయలక్ష్మి తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా రెండు వాహనాలలో తరలిస్తున్న 427 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. దీని విలువ సుమారుగా రూ.1,06,58,000/- ఉంటుంది. ఇట్టి గంజాయిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, మోతుగూడెం, సుకుమామిడి నుండి 07 గురు వ్యక్తులు రెండు వాహనాల్లో ప్లై ఉడ్ షీట్స్ మాటున హైదరాబాద్ మూసాపేటకు తరలిస్తూ పోలీసులకు పట్టుబడ్డారు.

### అశ్వారావుపేట వద్ద దొరికిన బొలేరో వాహనం పైన " పనస " కింద గంజాయి

అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జంగారెడ్డిగూడెం రోడ్డులోని సాయిబాబా టెంపుల్ వద్ద ఎస్సై శ్రీనివాస్ తన సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా ఒక బొలేరో వ్యాన్ లో నలుగురు వ్యక్తులు చాకచక్యంగా పనసకాయల లోడులా భావించే విధంగా వెనుక భాగంలో 359 కేజీల గంజాయిని దాచిపెట్టుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దారకొండ, అల్లూరిసీతారామరాజు జిల్లా నుండి హైదరాబాద్ నకు తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. దీని విలువ సుమారుగా రూ.89,83,000/- ఉంటుంది.

### అశ్వాపురం వద్ద తనిఖీల్లో ఒక ప్రైవేట్ "బస్సులో " వెనుక లగేజీ క్యాబిన్ లో గంజాయి

అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై తిరుపతి తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు నుండి ప్రత్యేకంగా ఒక ప్రైవేట్ బస్సులో వెనుక లగేజీ క్యాబిన్ లోపల భాగాన్ని కట్ చేసి, బస్సు లోపల సీట్ల క్రింద భాగాన్ని అరల వలే కట్ చేసి 249 కేజిల గంజాయిని అమర్చి హైదరా బాద్ నకు తరలిస్తుండగా అశ్వాపురం పోలీసులు పట్టుకోవడం జరిగింది. దీని విలువ సుమారుగా రూ.62, 07,500/-ఉంటుందని అంచనా.

### నిషేధిత గంజాయి తరలిస్తే కఠిన చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు

గంజాయి అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హెచ్చరించారు. మత్తు పదార్థాలు,మాదకద్రవ్యాలను నిర్మూలించడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ( టీఎస్.ఎన్.ఏబీ )తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో వారితో సమన్వయం పాటిస్తూ, సమాచారాన్ని సేకరిస్తూ నిషేధిత గంజాయి రవాణాను అడ్డుకోవడం జరుగుతుందని తెలియజేసారు. మూడు ఘటనలలో సుమారుగా రూ.2,58,48,500/-(రెండు కోట్ల యాభై ఎనిమిది లక్షల నలభై ఎనిమిది వేల ఐదు వందలు) విలువ గల 1,035 కేజిల నిషేధిత గంజాయిని స్వాదీనం చేసుకుని రవాణాకు ఉపయోగించిన వాహనాలను సీజ్ చేసి అట్టి వ్యక్తులను అరెస్టు చేసి జైలుకు పంపడమైనది వివరించారు. ఈ దాడులలో పాల్గొన్న పోలీసు అధికారులను, సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.




# బుజ్జితో ప్రయాణం ఎంతో ఆసక్తికరం

## అమితాబ్, కమల్ సర్‌లతో నటించడం అదృష్టం

హైదరాబాద్,మే26(అక్షరం న్యూస్

బుజ్జితో కలిసి భైరవ చేసిన ప్రయాణం ఎంతో ఆసక్తికరం. ఈ పాత్రలతో మూడేళ్లు ప్రయాణం చేశా' అన్నారు ప్రభాస్. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'కల్కి 2898 ఎ.డి'. దీపికా పదుకొణె కథానాయిక. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దిశా పటానీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించారు. వైజయంతీ మూవీస్ పతాకంపై సి.అశ్వనీదత్ నిర్మించారు. జూన్ 27న సినిమాని విడుదల చేస్తున్నారు. పురాణాలతో ముడిపడిన సైన్స్ ఫిక్షన్ చిత్రమిది. ఇందులో భైరవ అనే పాత్రలో కనిపిస్తారు ప్రభాస్. బుజ్జి అనే పేరుతో కూడిన వాహనం కూడా కథలో కీలకం. బుజ్జి, భైరవ పాత్రల్ని పరిచయం చేస్తూ బుధవారం రాత్రి రామోజీ ఫిల్మ్‌సిటీలో ఓ వేడుకని నిర్వహించారు. బుజ్జి వాహనాన్ని నడుపుకుంటూ వేదిక మధ్యలోకి వచ్చి అభిమానుల్ని అలరించారు ప్రభాస్. ఇదే వేడుకలో 'బుజ్జి – భైరవ' టీజర్‌నీ ప్రదర్శించారు. 'ఇంక తిరిగి వెళ్లేదే లేదు...' అంటూ ప్రభాస్ చేసిన సందడి టీజర్‌కి ఆకర్షణగా నిలిచింది. అనంతరం వేడుకలో ప్రభాస్ మాట్లాడుతూ 'అమితాబ్... కమల్ హాసన్ నటనని చూసి భారతదేశం స్ఫూర్తి పొందింది. అలాంటి గొప్ప నటులతో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం. అమితాబ్ బచ్చన్‌లాంటి నటుడు మన దేశంలో ఉన్నందుకు గర్వపడుతున్నా. ఆయన స్ఫూర్తితోనే వచ్చాం మేమంతా. నా చిన్నప్పుడు కమల్‌హాసన్ సర్ నటించిన 'సాగరసంగమం' చూసి అలాంటి దుస్తులు కావాలని మా అమ్మని అడిగి తెప్పించుకున్నా. ఇందులో ఉన్న మరో అందమైన స్టార్ దీపికా పదుకొణె. ఆమెతో కలిసి పనిచేయడం మంచి అనుభవం. దిశా పటానీని హాట్ స్టార్ అంటుంటారు మా నిర్మాత స్వప్నదత్. నిర్మాత అశ్వనీదత్ ఈ వయసులోనూ శ్రమించే విధానం చూసి ఎంతో నేర్చుకోవాలనిపిస్తుంది. ఇంత ఖరీదైన సినిమా తీస్తూ కూడా, ఇంకా ఏం చేద్దాం అని అడుగుతుంటారు. ఇంత భారీ సినిమాలు తీస్తూ, ఇన్నేళ్లు పరిశ్రమలో ఉన్నది ఆయనొక్కరేనేమో. తన రెండో సినిమానే ఎన్టీఆర్‌తో చేశారంటే ఆయన స్థాయి ఏమిటో అర్థమవుతుంది. అంతే ధైర్యం, తపనతో పనిచేస్తుంటారు ఆయన కుమార్తెలు స్వప్న, ప్రియాంక. వాళ్లకీ, బుజ్జిని పరిచయం చేస్తున్న దర్శకుడు నాగ్ అశ్విన్‌కి కృతజ్ఞతలు. ఈ సినిమా కోసం నేనూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నా అన్నారు. దర్శకుడు నాగ్ అశ్విన్ మాట్లాడుతూ 'పేరు చిన్నదే కానీ, సినిమాలో బుజ్జి మామూలుగా ఉండదు. సినిమా తీయడమే కష్టం, ఈ సినిమా కోసం ఇంజినీరింగ్ కూడా చేయాల్సి వచ్చింది. భవిష్యత్తు కారు నేపథ్యంలో సినిమా అన్నప్పుడు డిజైన్ గురించి తర్జన భర్జన పడ్డాం. మహీంద్ర గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రాకు ట్వీట్ చేశాక, ఆయన తన బృందాన్ని మాకు పరిచయం చేశారు. వాళ్లంతా చాలా సహకారం అందించారన్నారు. నిర్మాత సి.అశ్వనీదత్ మాట్లాడుతూ 'ఇది విడుదల తర్వాత చాలా పెద్ద సినిమా అవుతుంది అన్నారు.




# దేవర ఫియర్ సాంగ్‌కు 50 మిలియన్లకుపైగా వ్యూస్




హైదరాబాద్,మే26(అక్షరం న్యూస్

జూనియర్ ఎన్టీఆర్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ప్రాజెక్ట్ దేవర చిత్రానికి కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో వస్తోన్న ఈ మూవీ రెండు భాగాలుగా విడుదల కానుండగా.. దేవర పార్టు 1 అక్టోబర్ 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా దేవర నుంచి ఇటీవలే ఫియర్ సాంగ్ ను

లాంఛ్ చేశారు. అనిరుధ్ రవిచందర్ కంపోజ్ చేసిన ఈ పాట నెట్టింట గూస్‌బంప్స్ తెప్పిస్తోంది.ఫియర్ సాంగ్ యూట్యూబ్‌లో ఇప్పటిరకు 50 మిలియన్లకుపైగా వ్యూస్‌తో టాప్ వన్ ప్లేస్‌లో ట్రెండింగ్ అవుతోంది. ఫిషింగ్ హార్బర్ విలేజ్, పోర్ట్ మాఫియా నేపథ్యంలో వస్తోన్న దేవర గ్లింప్స్ ఇప్పటికే నెట్టింటిని షేక్ చేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ భామకు దేవర తెలుగు డెబ్యూ ప్రాజెక్ట్. దేవర పార్టు 1 డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ప్లిక్స్ దక్కించుకుంది. కాగా మేకర్స్ చాలా రోజుల క్రితం లాంఛ్ చేసిన దేవర ఒరిజినల్ సౌండ్ ట్రాక్ స్టన్నింగ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో సెగలు పుట్టిస్తోంది. దేవరలో బాలీవుడ్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ భైర పాత్రలో నటిస్తుండగా.. ప్రకాశ్ రాజ్,్గ ÷న్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ ఇతర కీ రోల్స్ పోషిస్తున్నారు. మల్టీ లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

# బేబీజాన్‌లో కేక పుట్టించిన కీర్తి సురేశ్




హైదరాబాద్,మే26(అక్షరం న్యూస్

మహానటి సినిమాతో తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది కీర్తిసురేశ్. ఈ సినిమాతో నేషనల్ అవార్డు అందుకున్న కీర్తిసురేశ్ బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న బేబీజాన్‌లో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోందని తెలిసిందే. కాగా ఈ మూవీలో కీర్తిసురేశ్ బోల్డ్ లిప్‌లాక్ సీన్‌లో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్న వార్త ఒకటి బీటౌన్‌గా హాట్ టాపిక్‌గా మారింది. బేబీ జాన్‌లో వామికా గబ్బి మరో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని కోలీవుడ్ డైరెక్ట్ కాలీస్ డైరెక్ట్ చేస్తుండగా.. జవాన్ డైరెక్టర్ అట్లీ నిర్మిస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీ నుంచి ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ లుక్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తోంది.ఈ చిత్రాన్ని మే 31న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తుండగా.. సినీ1 స్టూడియోస్, జియో స్టూడియోస్‌తో కలిసి ప్రియాఅట్లీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. బేబీజాన్ కీర్తిసురేశ్ బాలీవుడ్ డెబ్యూ సినిమా కావడం విశేషం. ఈ భామ ప్రస్తుతం తమిళంలో నాలుగు సినిమాల్లో నటిస్తోంది.

# కాజల్ సత్యభామ సినిమా జూన్ 7కు వాయిదా

హైదరాబాద్,మే26(అక్షరం న్యూస్



మే 31న సుమారు అరడజనుకు పైగా సినిమాలు విడుదలవుతాయయనుకుంటున్న సమయంలో అందులో ఒక్కో సినిమా వాయిదా పడుతూ వస్తోంది. సుధీర్ బాబు నటించిన 'హరోం హర' మే 31న విడుదల కావాల్సి వుంది, కానీ ఇప్పుడు ఆ సినిమా జూన్ 14న విడుదలవుతుంది. ఇప్పుడు ఇంకో సినిమా కూడా విడుదల వాయిదా వేశారు. కాజల్ అగర్వాల్ పోలీసు పాత్రలో నటించిన 'సత్యభామ' సినిమా కూడా విడుదల వాయిదా పడింది. కొత్త విడుదల తేదీ జూన్ 7 అని అధికారికంగా ప్రకటించారు. మే 31న ఎక్కువ సినిమాలు విడుదలకి ఉండటంతో, అందరితోపాటుగా ఎందుకు పోటీ అని జూన్ 7 కి ఈ 'సత్యభామ' ని వాయిదా వేసినట్టు తెలుస్తోంది. అయితే ఈ సినిమా ప్రీ విడుదల వేడుక మాత్రం యధావిధిగా జరుగుతుందని చెపుతున్నారు. నందమూరి బాలకృష్ణ ప్రత్యేక అతిధిగా వచ్చి ఈ సినిమా ప్రీ విడుదల వేడుకలో పాల్గొంటారని చెప్పారు. 'భగవంత్ కేసరి' సినిమా విజయం తరువాత కాజల్ అగర్వాల్

చేస్తున్న సినిమా ఈ 'సత్యభామ'. సుమన్ చిక్కాల దర్శకుడు, నవీన్ చంద్ర ఒక ముఖ్యమైన పాత్రలో కనపడనున్నాడని తెలుస్తోంది. కాజల్ అగర్వాల్ ఇందులో ఒక పవర్ ఫుల్ పోలీసు పాత్రలో నటించింది. ఈ చిత్ర ప్రచారాలు విరివిగానే చేస్తున్నారు, కాజల్ ఈ సినిమాని తన వ్యక్తిగతంగా తీసుకొని మరీ ప్రచారాలు చేస్తున్నట్టుగా వినికిడి. 'మేజర్' లాంటి అద్భుతమైన సినిమాకి దర్శకత్వం వహించిన, శశికిరణ్ తిక్క ఈ సినిమాకి సమర్పకుడు, అలాగే కథనం కూడా అందిస్తున్నారు.




# ఓటిటిలోకి విశాల్ రత్నం మూవీ

హైదరాబాద్,మే26(అక్షరం న్యూస్

తమిళ నటుడు విశాల్ చాలా రోజులు తర్వాత 'రత్నం' అంటూ ఊరమాస్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. సింగం చిత్రాల ఫేమ్ హరి ఈ సినిమాకు దర్శకత్వం వహించగా ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటించింది. ఈ సినిమాను తెలుగు, తమిళ భాషల్లో వరల్డ్ వైడ్‌గా ఏప్రిల్ 26న విడుదల చేయగా.. బాక్సాఫీస్ వద్ద మోస్తరు విజయం అందుకుంది. అయితే ఈ చిత్రం విడుదలై నెల రోజులు కూడా కాకముందే ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో ఈ సినిమా ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు బోర్డర్ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా స్టోరీ ఉండగా.. సముద్రఖని, యోగిబాబు, గౌతమ్ వాసుదేవ్ మీనన్ తదితరులు ఈ చిత్రంలో

కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి నేషనల్ అవార్డు విన్నర్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందించాడు.

# లవ్‌మీ సినిమాతో వస్తున్న వైష్ణవి చైతన్య

హైదరాబాద్,మే26(అక్షరం న్యూస్

ఈమధ్య కాలంలో ఒక తెలుగమ్మాయికి మంచి పేరు వచ్చిందంటే ఆ అమ్మాయి ఒక్క వైష్ణవి చైతన్య అనే చెప్పాలి. 'అల వైకుంఠపురంలో' అల్లు అర్జున్‌కి చెల్లెలుగా నటించి 'వాళ్ళు నా చున్నీ ఎత్తుకెళ్లి పోయారురా' అంటూ అల్లు అర్జున్ తో అన్న ఆ సన్నివేశం అందరికీ గుర్తుంది. అదే వైష్ణవి చైతన్య గురించి అదే అల్లు అర్జున్ 'బేబీ' సినిమా విజయోత్సవ సభలో ఎంత గొప్పగా చెప్పారో కూడా అందరికీ తెలిసిన విషయమే. వైష్ణవి చైతన్య 'బేబీ' అనే సినిమాతో తెలుగు పరిశ్రమలో ఒక ప్రకంపనలు సృష్టించింది. ఎక్కడినుండో వచ్చి తెలుగురాని కథానాయికలు ఏలుతున్న ఈ సమయంలో అవకాశం ఇస్తే తెలుగు అమ్మాయి ఎంత చక్కటి ప్రతిభను కనబరుస్తుందో చేసి చూపించింది వైష్ణవి. 'బేబీ' సినిమాతో విమర్శకుల ప్రశంసలే కాకుండా తెలుగు రాష్ట్రాల్లో యువతని కూడా ఇట్టే ఆకర్షించిన నటి వైష్ణవి చైతన్య. ఇప్పుడు 'లవ్ మీ' సినిమాకి ప్రత్యేక ఆకర్షణ వైష్ణవి చైతన్య అని మాత్రమే చెప్పాలి అని అంటున్నారు.'మే 25న విడుదలవబోతున్న 'లవ్ మీ' సినిమాలో అందరి దృష్టి ఇప్పుడు వైష్ణవిపైనే ఉన్నాయని తెలుస్తోంది. 'బేబీ' సినిమాతో ఒక సంచలనం సృష్టించిన వైష్ణవి, 'లవ్ మీ' లో ఎలాంటి పాత్ర చేస్తోంది, ఆమె ప్రతిభని తెలుగు ప్రేక్షకులకి మరోసారి చూపించే దిశగా ఆ పాత్ర ఉంటుందా అనే ఆసక్తితో ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో కథానాయకురాలిగా నటించటంతో పాటు, ఒక పాట కూడా పాడింది వైష్ణవి. లెజండరీ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి ఈ సినిమాకి సంగీతం సమకూరిస్తే, అయన సంగీత దర్శకత్వంలో వైష్ణవి పాట పాడటం ఇంకొక ఆసక్తికరమైన విషయం. ఈ సినిమాకి దర్శకుడు అరుణ్ భీమవరపు, ఛాయాగ్రహణం దేశంలో అత్యంత ప్రతిభావంతుడైన పీసీ శ్రీరామ్. ఇంతమంది పెద్ద పెద్ద సాంకేతిక నిపుణలతో పనిచేసే అవకాశం తన కెరీర్ ఆరంభంలోనే వైష్ణవికి రావటం నిజంగా ఆమె ప్రతిభకి తార్కాణం. ఆశిష్ రెడ్డి ఈ సినిమాలో కథానాయకుడు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఈ సినిమాని నిర్మిస్తున్నారు.



# ఆరు ప్రాజెక్టులపై రెరా కొరడా..

## కంపెనీలకు షోకాజ్ నోటీసులు

హైదరాబాద్,మే26(అక్షరం న్యూస్

రేరా నిబంధనలు ఉల్లంఘించిన పలు రియల్ ఎస్టేట్ కంపెనీలకు షోకాజు నోటీసులు జారీ చేశారు. ఆరు కంపెనీలు రేరా అనుమతులు లేకుండా అక్రమాలకు పాల్పడుతున్నట్లుగా గుర్తించారు. మియాపూర్ ప్రజ్ఞ ఎకోస్పెన్, చింతల్‌కుంట శ్రీ సిద్ధి వినాయక ప్రాపర్టీ డెవలపర్స్, కొండాపూర్ నార్త్ ఈస్ట్ హెబిటీషన్స్, సంగారెడ్డి జిల్లా వి.ఆర్. ప్రమోటర్స్ అండ్ డెవలపర్స్, కెపిహెచ్‌బీ కాలనీ ఇన్వెస్టు ఇన్ ఫ్రా ప్రోజెక్టు, కొంపల్లి భారతి లేక్యూ టవర్ బిల్డర్స్ రేరా నిబంధనలు ఉల్లంఘించినందున 15 రోజుల లోగా సంజాయిషి సమర్పించాలని ఆదేశిస్తూ షోకాజు నోటీసులు జారీ చేసినట్టు రెరా అథారిటి పేర్కొంది.రియల్ ఎస్టేట్ కంపెనీలకు జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ, యూడీఏ, టీజీఐఐసీ, ఇతర స్థానిక సంస్థల అనుమతులతో పాటు రెరా రిజిస్ట్రేషన్ ఉంటేనే కొనుగోలుదారులకు భద్రత, భరోసా చేకూరుతుందని రేరె తెలిపింది. ఇల్లు, ఫ్లాట్ కొనాలి అనుకునే వారు రేరా రిజిష్టర్డు ప్రాజెక్టులలో మాత్రమే కొనుగోలు చేయాలని రెరా అథారిటి కొనుగోలు దారులకు సూచించింది.

ఫ్రీలాంచ్ ఆఫర్లను నమ్మి రెరా రిజిస్ట్రేషన్ లేని ప్రాజెక్టులలో కొని మోసపోరాదని రెరా అథారిటి విజ్ఞప్తి చేసింది. రేరా రిజిస్ట్రేషన్ పొందకుండా, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ, యూడీఏ, టీజీఐఐసీ, ఇతర స్థానిక సంస్థల అనుమతులు లేకుండా వ్యాపార ప్రకటనలు జారిచేయడం, మార్కెటింగ్‌కు పాల్పడటం రేరా చట్ట రీత్యా నేరమని అథారిటి స్పష్టం చేసింది.

కొనుగోలు చేసే ముందు ఆయా ప్రాజెక్టులు, కంపెనీల నేపథ్యం తెలుసుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. రేరా అనుమతి పొందినవి, ఆయా ప్రాజెక్టుల పూర్తి వివరాలు, ప్రమోటర్ పేరు, చిరునామా, ఇతర అన్ని వివరాలు రేరా వెబ్ సైటులో అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. బాధ్యతగా పరిశీలించుకుని మోసాలకు గురికాకుండా కొనుగోలు చేసుకోవాలని రేరా స్పష్టం చేసింది.




### ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు.. ఎవరైనా ఫిర్యాదు చేయొచ్చు

రియల్ ఎస్టేట్ కంపెనీలు రేరా నిబంధనలు ఉల్లంఘించినచో వెంటనే రేరాను సంప్రదించాలని సూచించింది. వాట్సప్ నెం: 9000006301, ఫోన్ నెంబరు: 040-29394972తో పాటు మెయిల్ ద్వారా తగు డాక్యుమెంటరి ఆధారాలతో ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చునని పేర్కొంది. వాటిని పరిశీలించి రేరా నిబంధనల ఉల్లంఘనల సెక్షను 59 ప్రకారం అపరాధ రుసుము విధించడంతో పాటు చట్టరీత్య తగు చర్యలు తీసుకుంటామని అథారిటి స్పష్టం చేసింది.

అంతేగాకుండా రెవెన్యూ రికవరీ యాక్టు ప్రకారం చర్యలు తీసుకునేందుకు సంభందిత జిల్లా కలెక్టర్లకు సిఫారసు చేయడం జరుగుతుందని, అదేవిధంగా లోకల్ అథారిటి పరిధికి వచ్చినచో క్షేత్రస్థాయిలో చర్యలకై సిఫారసు చేయడం జరుగుతుందని రేరా అథారిటి తెలిపింది.

### రూ. 30.99 కోట్ల ఫైన్.. రూ. 13.70 కోట్లు రికవరీ

రేరా అథారిటి పూర్తి స్థాయిలో ఏర్పడిన 11 నెలల కాలంలోనే 2338 ప్రాజెక్టుల రిజిస్ట్రేషన్ పూర్తి చేయడంతో పాటు ఫామ్ఎమ్ ద్వారా అందిన దాదాపు 210 ఫిర్యాదులకు తీర్పులు జారీ చేయడం జరిగిందని అథారిటి తెలిపింది. ఇప్పటి వరకు 8270 ప్రాజెక్టులకు రిజిస్ట్రేషన్లు జారీ చేసినట్లు అథారిటి వెల్లడించింది.

అదేవిధంగా 918 ప్రాజెక్టులు రేరా నిబంధనలు అత్రిక్రమించినట్లు గుర్తించి 30 కోట్ల 99 లక్షల 12 వేల 963 రూపాయలు అపరాధ రుసుముగా విధించినట్లు అథారిటి స్పష్టం చేసింది. అందులో 13 కోట్ల 70 లక్షల 8 వేల 925 రూపాయలు రికవరి చేసినట్లు అథారిటి పేర్కొంది. రేరా నిబంధనలు ఉల్లంఘించిన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను రేరా ఎంతమాత్రం ఉపేక్షించబోదని, రియల్ రంగంలో మోసాలకు అట్టుకట్ట వేసి కొనుగోలు దారుల ప్రయోజనాలను కాపాడేందుకు రేరా చట్టం పాటు - పడుతుందని అథారిటి వెల్లడించింది.

# మేడిగడ్డ పనులు షురూ..





హైదరాబాద్,మే26(అక్షరం న్యూస్

సాగునీటి రంగంలో ప్రయోగశాలగా మారిన మేడిగడ్డ మరమ్మతుల ప్రక్రియలో మరోకొత్త కోణం ఆవిష్కరణ కానుంది. సమస్యాత్మక 7వ బ్లాక్ పునాదులకు అదనపు శక్తిని అందించేందుకు పునాదుల్లో ఉక్కు ఫలకలను దించేందుకు నీటిపారుదల శాఖ నిర్ణయించింది.

ప్రపంచంలోని పలు ఇంజనీరింగ్ సంస్థలతో సంప్రదింపులు జరిపిన ఇరిగేషన్ డిపార్టు మెంట్ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. రెండు ఇంచుల మందంతో తొమ్మిది మీటర్ల లోతులోకి 7వబ్లాక్ చుట్టు పునాదుల్లోకి ఉక్కు ఫలకలను దించితే పునాది పటిష్టంగా ఉండటంతో పాటుగా నీటి ఊటల నియంత్రణ జరగనున్నట్లు నీటిపారుదల శాఖ నిర్ణయించింది. మరో రెండురోజుల్లో ఉక్కుఫలకల పనులు ప్రారంభం కానున్నట్లు సమాచారం.

మేడిగడ్డ బ్యారేజీ 7వబ్లాక్ పునరుద్ధరణ ప్రభుత్వానికి సవాల్‌గా నిలిచింది. ఒక అడుగు ముందుకు వేస్తే వంద అడుగులు వెనక్కు వేయాల్సి వస్తుంది. నేషనల్ డ్యాంసేఫ్టీఅథారిటీ మధ్యంతర నివేదికను అనుసరించి కుంగిన 7వబ్లాక్ పనులుకొనసాగుతుంటే ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ రాష్ట్ర నీటిపారుదల శాఖ పనుల్లో శాస్త్రీయతను జోడించి ముందుకు వెళ్లుతోంది.

జూన్ మొదటి వారంలోగా 7వబ్లాక్ కింగిన 18,19,20వ పియర్ల మరమ్మతులు పూర్తి కాకుంటే ఇక ఈ బ్లాక్ గోదారమ్మ ఒడిలోకి చేరే ప్రమాదం ఉండటంతో సాధ్యమైనంతవరకు పనుల్లో వేగం పెంచారు. పూణే సెంట్రల్ వాటర్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్తల సూచనలు, నేషనల్ డ్యాంసేఫ్టీ అథారిటీ మధ్యంతర నివేదిక ఆధారంగా పనులు సాగుతున్నప్పటికీ ఊహించని సంఘటనలు చోటు చేసుకోవడంతో ఇంజనీర్లు మేదస్సుకు పదునుపెడుతూ పనుల్లో వేగం పెంచుతున్నారు.

### నిషిద్ధ ప్రాంతంగా మేడిగడ్డ

7వబ్లాక్ 20 పియర్ దగ్గర బారీ గొయి ఏర్పడటంతో మరమ్మతులకోసం అనేక జాగ్రతలను నీటిపారుదల శాఖ తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో పరిశోధనలు పూర్తి అయ్యేంతవరకు ఇతరులను, సందర్శకులను, రాజకీయ నాయకులతో పాటు ప్రజలందరినీ మేడిగడ్డ బ్యారేజీ పరిసరాల్లో ప్రభుత్వం నిషేధించింది. గోయిలోపలికి



ప్రత్యేక పద్ధతిలో విద్యుత్ తరంగాలను పంపించడంతో పాటు శబ్దాలను ఎప్పటికప్పుడు రికార్డు చేసే సెన్సార్లను ఆదివారం గోయిలోలి పంపించారు.

ఈ సెన్సార్లు శబ్దతరంగాలను రికార్డుచేసిభూమిపొరల పటిష్టత,నాణ్యత, భవిష్యత్ ప్రమాదాలను అంచనావేయనుంది. ఈ నేపథ్యంలో మేడిగడ్డ బ్యారేజీలో గోదావరి నది ప్రవాహ సవ్వళ్లు మినహా ఇతర శబ్దాలు వినిపించకుండా జాగ్రతలు తీసుకుంటున్నారు. మేడిగడ్డ బ్యారేజీ తెలంగాణ వైపు పోలీసు ఔట్ పోలీసు స్టేషన్ ఏర్పాటుచేసి డ్రోన్ల పర్యవేక్షణలో ప్రతిక్షణం పర్యవేక్షిస్తున్నారు.

బుధవారంలోగా పరీక్షలు అన్నీ పూర్తిచేసి గోయి ఏర్పడిన ప్రాంతంలో పవర్ ప్రెషర్ గ్రౌటింగ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఇసుక,కంకర,నీరు ఒకప్రత్యేక పద్ధతి ద్వారా సమస్యలు ఉత్పన్నమైన భూగర్భంలోనికి పంపించే ప్రక్రియ పవర్ ప్రెషర్ గ్రౌటింగ్ పద్ధతి, బ్రహ్మపుత్ర నదిపై నిర్మించిన బ్యారేజీలకు ఈ విధానం వాటినట్లు తెలుస్తోంది.

పునాదుల్లో ఉక్కుఫలక అమరిక సమస్యాత్మకమైన 7వ బ్లాక్ పునాదుల్లో నీటిఊటలను అరికట్టేందుకు, పునాదులకు అదనపు శక్తిని కల్పించేందుకు బ్యారేజీ గేట్లచుట్టు తొమ్మిదిమీటర్ల లోతు నుంచి పైవరకు ఇనుప ఫలకలను దించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మరో రెండు రోజుల్లో ఈ పనులు ప్రారంభం కానున్నాయి.పునాదులకు ఈ ఉక్కు ఫలకలు మరింత శక్తిని ఇవ్వడంతో పాటుగా భవిష్యత్‌లో గోయిలు ఏర్పడే ప్రమాదం ఉండదని నీటిపారుదల నిపుణులుచెప్పారు.

### పరిశోధనల ఖర్చు ప్రభుత్వానిదే

కాళేశ్వరం ప్రాజెక్టు అంతర్భాగాలైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల సమస్యలపై పరిశోధనలకు అయ్యే ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకరించింది.నేషనల్ డ్యాంసేఫ్టీ అథారిటీ, పూణ శాస్త్ర వేత్తల పరిశోధన, అవసరమైన డిజైన్లు తదితర ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది.

అయితే మరమ్మతులకు అయ్యే ఖర్చు పూర్తిగా నిర్మాణ సంస్థలు ఎల్ అండ్ టీ, పీఈఎస్, నవయుగ భరించాల్సి ఉంటుందని మరోసారి నీటిపారుదల శాఖ స్పష్టం చేసింది. డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ ముగిసిందని ఎల్ అండ్ టీ చేస్తున్న వాదనలపై న్యాయవిచారణ కమిటీ ఇచ్చే తీర్పుపైనే స్పందించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం మేడిగడ్డ మరమ్మతుల పనులు ఎల్ అండ్ టీ నిర్మాణ సంస్థ చేయిస్తోందని అధికారులు స్పష్టం చేశారు.

## తెలంగాణలో భారీ వర్షాలు..

హైదరాబాద్,మే26(అక్షరం న్యూస్

తెలంగాణలోని పలు జిల్లాల్లో ఆదివారం సాయంత్రం ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులకు పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దాంతో పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం నెలకొన్నది. వర్షాలకు వేర్వేరు ఘటనల్లో పది మంది మృతి చెందారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో ఆదివారం సాయంత్రం ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులకు పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దాంతో పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం నెలకొన్నది. వర్షాలకు వేర్వేరు ఘటనల్లో పది మంది మృతి చెందారు. దీంతో మృతుల కుటుంబాల్లో విషాదం అలుముకున్నది. నాగర్ కర్నూలు జిల్లాలో ఆదివారం వర్షం కురిసింది. తాడూరు మండలం ఇంద్రకల్ గ్రామ శివారులో షెడ్ నిర్మాణంలో ఉండగా.. సాయంత్రం వర్షానికి గోడ కూలిపోయింది. ఈ ఘటనలో నలుగురు మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.

## రెండో ప్రపంచ యుద్ధం నాటి సబ్‌మెరైన్ లభ్యం



హైదరాబాద్,మే26(అక్షరం న్యూస్

వాషింగ్టన్ : అమెరికాకు చెందిన జలంతర్గామి ఒకటి దొరికింది. 80 ఏళ్ల క్రితం అమెరికా నేవీలో సేవలందించిన సబ్‌మెరైన్‌గా గుర్తించారు. ఈ జలంతర్గామి దక్షిణ చైనా సముద్రంలో కనుగొన్నారు. ఈ సబ్‌మెరైన్ ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉండటం విశేషం. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో అమెరికా నౌకాదళంలో యూఎస్ఎస్ హార్డర్ సబ్‌మెరైన్ విశేషమైన సేవలందించింది.జపాన్ ఆక్రమణ నుంచి ఫిలిఫ్పీన్స్‌ను కాపాడేందుకు అమెరికా నౌకాదళానికి చెందిన ఈ సబ్‌మెరైన్ 79 మంది సిబ్బందితో బయల్దేరి వెళ్లి సముద్రంలో కనిపించకుండా పోయింది. అయితే, సిబ్బందితో పాటు మునిగిపోయినట్లు అప్పట్లోనే భావించారు. కానీ, దానికి సంబంధించిన అవశేషాలు కానీ దొరకలేదు. కొన్నిరోజులపాటు దీనికి గురించి వెతికిన అధికారులు.. తర్వాత దాని సంగతి మరిచిపోయారు. అయితే, రెండు రోజుల క్రితం దీని శిథిలాలు దక్షిణ చైనా సముద్రంలో కనుగొన్నారు.

ఉత్తర ఫిలిఫ్పీన్స్ ద్వీపం లుజోన్ నుంచి 3000 అడుగుల వద్ద ఈ సబ్‌మెరైన్‌ను గుర్తించారు. కన్నింగ్ టవర్ వెనక ఉన్న జపనీస్ డెప్త్ చార్జ్ భాగంలో కొంత దెబ్బతిన్నట్లు గుర్తించారు. సంక్లిష్టమైన యుద్ధంలో హార్డర్ విజయం సాధించినప్పటికీ ఓటమిపాలైందని ఎన్‌హెచ్‌హెచ్‌సీ డైరెక్టర్, యూఎస్ నేవీ రిటైర్డ్ అడ్మిరల్ కూడా అయిన శామ్యూల్ జే కాక్స్ చెప్పారు.

## ప్రాణంతీసిన ఆన్‌లైన్ బెట్టింగ్.. అప్పు తీర్చలేక ఆత్మహత్య

హైదరాబాద్,మే26(అక్షరం న్యూస్




హైదరాబాద్,మే26(అక్షరం న్యూస్

నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం కోట కుంటపల్లి గ్రామ శివారులోని తన సొంత మామిడి తోటలో శశాంక్ రెడ్డి(35) అనే వ్యక్తి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. లింగాల ఎస్ఐ జగన్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. చెన్నంపల్లి మాజీ సర్పంచ్ వనజ, విష్ణువర్ధన్ రెడ్డి దంపతుల కుమారుడు శశాంక్ రెడ్డి హైదరాబాద్ లోని ఓ అద్దె ఇంట్లో భార్యతో కలిసి ఉంటూ చార్టెడ్ అకౌంటెంట్ కోర్సు చదువుతున్నాడు.

గత కొన్ని నెలలుగా ఆన్‌లైన్ బెట్టింగ్‌లలో లక్షల రూపాయలు పెట్టి అప్పుల పాలయ్యాడు. ఇంట్లో చెప్పుకోలేక అప్పులు తీర్చే మార్గం కనిపించకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన శశాంక్ శనివారం రాత్రి హైదరాబాద్ నుంచి బయలుదేరి ఆదివారం తెల్లవారుజామున లింగాల మండల పరిధిలోని కొత్తకుంటపల్లిలోని మామిడి తోటకు చేరుకున్నాడు. క్షనికమైన ఆవేశంలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

విష్ణు వర్దన్ రెడ్డి మామిడితోట వద్దకు వెళ్లి చూడగా కొడుకు చెట్టుకు వేలాడుతూ కనిపించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించారు. మృతుడి తండ్రి విష్ణువర్ధన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు.

# ఆదీవాసీ ప్రజలను ఆటవిక జీవితానికే పరిమితం చేస్తున్న మావోయిస్టులు







- మావోయిస్టుల ఆలోచనా సరళి పురోగమిస్తుందా?..తిరోగామిస్తున్నదా?..
- ప్రభుత్వాలు ఆధివాసీలకు విద్య, వైద్యం, రవాణా ఏర్పాటు చేస్తుంటే ..... మావోయిస్టులు దుశ్చర్యలకు పాల్పడుతున్నారు
- మావోయిస్టులు అమర్చిన బూబిట్రాప్స్ వలన ఇద్దరు అదీవాసి మహిళలకు తీవ్రగాయాలు
- మావోయిస్టులు... పోలీసుల ఎదుట లొంగిపోయి సాధారణ జీవితం గడపాలి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /మే.26/ అక్షరం న్యూస్

ఆదీవాసీ ప్రజలను ఆటవిక జీవితానికే పరిమితం చేస్తున్న మావోయిస్టులు ...పోలీసుల ఎదుట లొంగిపోయి సాధారణ జీవితం గడపాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపునిచ్చారు.

తెలంగాణ ఛత్తీస్గఢ్ సరిహద్దు గ్రామమైన భీమారం సమీప అటవీ ప్రాంతంలో నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన మిలీషియా అమర్చిన బూబిట్రాప్స్ వలన ఇద్దరు అదీవాసి మహిళల రెండు కాళ్ళకు తీవ్ర గాయ్యాలయ్యాయి. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారు చివరకు బ్రతికి బయటపడినారు. నిషేధ సిపిఐ మావోయిస్టు పార్టీ మిలీషియా చేస్తున్న ఆటవిక చర్యల వలన అవాయంకవు ఆదివాసి ప్రజల ఆస్తులకు, ప్రాణాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇటీవల కాలంలో పూసుగుప్ప అటవీ ప్రాంతంలో నిషేధిత మావోయిస్టులు అమర్చిన బూబీ ట్రాప్స్ వలన సామాన్య ఆదివాసీ ప్రజలకు చెందిన మూడు ఆవులు, రెండు కుక్కలు మరణించడం జరిగిందన్నారు. నిషేధిత సిపిఐ మావోయిస్టులు దురాలోచనలతో ఏర్పాటు చేస్తున్న బూబీట్రాప్స్, ఐఈడి ల వలన ఆయా అటవీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలు భయభ్రాంతులకు గురౌతున్నారు. అదేవిధంగా పూసగుప్ప మరియు ఉంజుపల్లి గ్రామాల మధ్య శనివారం నాడు రహదారికి అడ్డంగా చెట్లను నరికి పడేసి ఆదివాసి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించారని, ఒకవైపు ప్రభుత్వాలు ఆదివాసి ప్రజలకు విద్య, వైద్యం, రవాణా వంటి అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేస్తూ వారిని అభివృద్ధి చేస్తుంటే, మరో వైపు మావోయిస్టులు మిలీషియా చేత దుశ్చర్యలకు పాల్పడుతూ ఆదీవాసీ ప్రజలను ఆటవిక జీవితానికే పరిమితం చేస్తున్నారు. ఇలాంటి చర్యలకు వలన మావోయిస్టుల ఆలోచనా సరళి పురోగమిస్తుందా?..తిరోగామిస్తున్నదా?.. ఆలోచించుకోవాల్సిన అవసరం మావోయిస్టులకు ఎంతైనా ఉంది.మావోయిస్టు పార్టీకి చెందిన మిలీషియా వలన ఆదీవాసి ప్రజలకు నష్టమే తప్ప ఎలాంటి లాభం లేదని ప్రజలు గ్రహించాలి. నిషేధిత మావోయిస్టు పార్టీ మిలీషియా వలన సామాన్య ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులకు మావోయిస్టు పార్టీ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా తమ ప్రాంత అభివృద్ధి కోసం,తమ భవిష్యత్ కోసం ఇలాంటి పద్ధతులను మానుకొని మావోయిస్టు పార్టీని వీడి పోలీసుల ఎదుట లొంగిపోయి సాధారణ జీవితం గడపాలని కోరారు. జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన ఆపరేషన్ చేయూత" కార్యక్రమానికి ఆకర్షితులై ఈ సంవత్సరం జనవరి నెల నుండి ఇప్పటివరకు 15 మంది మావోయిస్టులు లొంగిపోవడం జరిగింది. ఇందులో నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు డిప్యూటీ కమాండర్లు, ముగ్గురు ఏరియా కమిటీ సభ్యులు, 05గురు దళసభ్యులు, 05గురు మిలీషియా సభ్యులు లొంగిపోవడం జరిగిందని. వారికి ప్రభుత్వం తరపున అందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ఘనంగా శతాధిక వృద్ధురాలి జన్మదిన వేడుకలు






సిద్దిపేట్/చిన్నకోడూరు/చిగురుమామిడి/మే 26 (అక్షరం న్యూస్)

చిన్నకోడూరు మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన కల్లేపల్లి ముత్తవ్వ 100వ జన్మదిన వేడుకలు ఆదివారం కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. కుమారులు కల్లేపల్లి మైసయ్య, రాయ మల్లు, కూతురు ఎల్లమ్మ వారి పిల్లలు, మరియు వారి పిల్లలు ఈ వేడుకలు పాల్గొన్నారు. ముత్తవ్వ కుటుంబానికి చెందిన 90మంది, ఒకే చోట చేరి 100 పుట్టినరోజు వేడుకలు చేశారు. ఆమెతో కేకు కట్ చేయించారు. ముత్తవ్వ వందేళ్లు దాటడం, నేటికీ ఆరోగ్యంగా ఉండటం, కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యులు సందడిగా గడిపారు.ఈ వేడుకలో మనవలు,కల్లేపేల్లి మల్లేష్ గ్రామపంచాయతీ కార్యదర్శి కల్లేపేల్లి వినోద్, న్యాయవాది ప్రశాంత్, అలేఖ్య, శ్రీనివాస్, సరవ్వ, మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ గురుకులాల్లో ఇంటర్‌కు దరఖాస్తు ల ఆహ్వానం

**మిగిలిన సీట్లకి ఆన్ లైన్ దరఖాస్తు కి చివరి తేదీ మే 31**

చొప్పదండి/ కరీంనగర్, మే 26 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి.. సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల సొసైటీ పరిధిలోని నాన్ సీవోఈ విద్యాలయాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి జూనియర్ ఇంటర్‌లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చొప్పదండి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ ఎల్.స్వాతి తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 31 వరకు గురుకుల సొసైటీ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ, హెచ్ఈసీ, వొకేషన్ కోర్సుల్లో సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. దరఖాస్తు రుసుము కింద ఆన్‌లైన్లో రూ.100 చెల్లించాలని కోరారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు

## మాజీ ఎంపీపీ కాంపల్లి రాము కి కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వరరావు సంతాపం..



ఖమ్మం/తల్లాడ మే 26 (అక్షరంన్యూస్)

తల్లాడ మాజీ ఎంపీపీ కాంపల్లి రాము ఆకస్మిక మృతికి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వరరావు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2006 సంవత్సరంలో ఎంపీపీగా రాము సేవలందించాలని తెలిపారు. ఆయన ఎంపీపీగా తల్లాడ మండలాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు. అదేవిధంగా ఎంపీటీసీలకు సహకారం అందిస్తూ ముందుండేవారని అన్నారు. ఆయన ఆకస్మికమరణంబాధాకరమని అన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



శంకరపట్నం/కరీంనగర్/ మే 26 (అక్షరం న్యూస్ )

శంకరపట్నం మండలం తాడికల్ జడ్పీహెచ్ఎస్ 1995-96 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల కలయిక ఆదివారం ఘనంగా నిర్వహించారు. అలనాటి ఉపాధ్యాయులను ఆప్యాయంగా పలకరించి అలనాటి జ్ఞాపకాలను, స్మృతులను గుర్తు చేసుకుని ఉపాధ్యాయులు చెప్పిన విద్యాబుద్ధులతో జీవితంలో నిలదొక్కుకున్నామన్నారు. ఉపాధ్యాయులు ఐలయ్య, కుమారస్వామి,రాంరెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కలయికలో దాదాపు 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు భోజనం చేశారు.

## కన్నాపూర్,లింగాపూర్ లో హనుమాన్ దీక్ష సేవా సమితి శోభ యాత్ర



శంకరపట్నం/ కరీంనగర్/మే 26 (అక్షరం న్యూస్)

శంకరపట్నం మండలం కన్నాపూర్, లింగాపూర్ గ్రామంలో హనుమాన్ దీక్ష సేవ సమితి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఆంజనేయ స్వాములు మాల ధరించిన భక్తులు హనుమాన్ చిత్రపటంతో శోభయాత్రగా గ్రామంలో జరిపించారు. భక్తులు మంగళ హారతులతో, కొబ్బరికాయలతో మొక్కులు చెల్లించుకున్నారు.


**PUBLIC NOTICE**

Environmental Clearance has been accorded to **Greenways BioEnergy Private Limited** by the Ministry of Environment, Forest and Climate Change (MOEF&CC), Government of India, New Delhi for establishment of Distillery plant (250 KLD) & Power plant (8.0 MW) in Guggilla Village, Bejjanki Mandal, Siddipet District, Telangana. The Environmental clearance has been accorded by the Ministry of Environment, Forest and Climate Change (MOEF&CC), Government of India, New Delhi vide EC Identification No. EC22A022TG142153 dated 28/11/2022.

Copy of the clearance letter is available with the Telangana State Pollution Control Board and may also seen at website of Ministry of Environment, Forest and Climate Change (MOEF&CC) at http:envfor.nic.in

**PROJECT PROPONENT**

**M/s. Greenways BioEnergy Private Limited**

**Guggilla Village, Bejjanki Mandal,**

**Siddipet District, Telangana**

**బహిరంగ ప్రకటన**

తెలంగాణ, సిద్దిపేట జిల్లా, బెజ్జంకి మండలము, గుగ్గిల్లా గ్రామము నందు ఇథనాల్ ప్లాంటు (ప్రతిరోజు 250 కిలో లీటర్ల ) మరియు పవర్ ప్లాంటును(8.0 మెగా వాట్ల) స్థాపన నిమిత్తమై పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం న్యూఢిల్లీ వారు గ్రీన్‌వేస్ బయోఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ కు పర్యావరణము అనుమతి జారీచేయబడినది. సదురు పర్యావరణ అనుమతి మంత్రిత్వ శాఖ గుర్తింపు సంఖ్య EC22A022TG142153 మరియు లేఖ నం. IA-J-11011/391/2022-IA-II(I) తేది 28 నవంబర్, 2022 ద్వారా జారీచేయబడినది.

అనుమతి యొక్క లేఖ నకలు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వద్ద లభ్యమగును మరియు పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం న్యూఢిల్లీ వెబ్ సైట్ http:envfor.nic.in వద్ద కూడా చూడవచ్చును.

సం

గ్రీన్‌వేస్ బయోఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్

గుగ్గిల్లా గ్రామము. బెజ్జంకి మండలము, సిద్దిపేట జిల్లా.

## కీర్తిశేషులు మామిడి రాజేశం జ్ఞాపకార్థం సిమెంట్ బెంచీలు ఏర్పాటు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 26 అక్షరం న్యూస్:** రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన కీర్తి శేషులు మామిడి రాజేశం జ్ఞాపకార్థంగా తన కుమారుడు మామడి సంతోష్ ఆధ్వర్యంలో 4 సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయడం జరిగింది. బేగంపేట్ గ్రామంలో 2, సెంటినరీ కాలనీలోని ఫ్రెండ్స్ కేఫ్ వద్ద ఒకటి, జూలపల్లి లో ఒకటి ఏర్పాటు చేయడం జరిగింది.

## నిడిగొండ హైస్కూల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్), మే 26 :** మండలంలోని నిడిగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994-95 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం అదే పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనంను ఘనంగా జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా వారు చిన్నవాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందోత్సహాలతో ఒకరినొకరు అలింగనం చేసుకొని యోగక్షమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమను విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి మెమొ టోలు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎం. యాదగిరి, డి.శ్రీనివాస్, చంద్రశేఖర్, యాకుబ్ ఆలీ, రమేష్, నాగరాజు రాజయ్య రవి. కరుణాకర్, అబ్బాస్, శ్రీనివాస్, విక్రమ్, శ్రీకర్, సంపత్ కుమార్, సత్యనారయణ, శ్రీనివాసులు, మ ల భాగ్యలక్ష్మి, సుమతి, అరుణ, పుష్ప, మంగ, చైతన్య, సునీత, వసంత, అండాలు, అనిత తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ అన్నీ నూతన పాఠశాలను ప్రారంభించిన కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 26 / అక్షరం న్యూస్ :** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించినప్పుడే ప్రైవేట్ పాఠశాలలు సంపూర్ణంగా పని చేసినట్లని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏడవ డివిజన్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. ఆదివారం కార్పోరేషన్ పరిధిలోని 7 వ డివిజన్ పద్మ శ్రీ హిల్స్ లో సెయింట్ అన్నీ నూతన స్కూల్ ను మదర్ అంతోనమ్మతో కలిసి కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు వేల రూపాయల ఫీజులు చెల్లించి చదివిస్తారని, విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని సూచించారు.

## వీఆర్ ఫర్‌యూ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 26 / అక్షరం న్యూస్ :** వేసవి కాలంలో ఎండ వేడిమితో అలసటకు గురయ్యే వారికి చల్లని మజ్జిగ ప్యాకెట్లను వీఆర్ ఫర్‌యూ గ్రూప్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమని మణికొండ బి ఆర్ ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం వీఆర్‌ఫర్‌యూ గ్రూప్ మణికొండ స్వర్ణ దేవాలయం సమీపంలో చల్లని మజ్జిగ ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ కార్యక్రమానికి ఆయన ప్రెసిడెంట్ బి.బాపూజీ, సెక్రటరీ శ్రీ డిఎస్ఆర్ దాస్ లతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ గ్రూప్ సమాజ శ్రేయస్సు కోసమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బి ప్రదీప్ రావు, సాంబశివరావు, ఎస్ రామసుబ్బయ్య, ఎస్ నాగేంద్రరావు, రంగాచారి, నాగభూషణం,కన్నయ్య, ప్రభావతి, మంజు అంగర్వాల్, అల్కాపూర్ నుంచి లక్ష్మణ్, కాంతారావు, నాయుడు, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## హెూమ్ లోని పెద్దాయనకు అంత్యక్రియలు చేస్తున్న బాల్ రెడ్డి



**జవహర్నగర్ : అక్షరంన్యూస్ :** వృద్ధాప్య0లో ఎవరు లేని వాళ్ళకు ఆశ్రయం మరియు ఆహారం అందించడమే కాకుండ వృద్ధుల మంచి చెడు చూసుకుంటూ, వయసు మీద పడి కాలం చేసిన వాళు ళ కు ఒక కొడుకులా ముందుండి అంత్యక్రియలు చేస్తూ హౌరా అని పించే విధంగా బాలాజీ నగర్ లో ఆదర్శ వృద్ధ ఆశ్రమాన్ని నడుపుతున్న వ్యక్తి మన బాల్ రెడ్డి. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆదర్శ్ వృద్ధాశ్రమం లో నిన్న రాత్రి అనా రోగ్యకరణంగా మరణించిన పెద్దాయనకు అన్నీ తానై ముందుండి ఏమాత్రం తగ్గిపోకుండా అంతకుమించి అంత్యక్రియలు నిర్వహించిన ఆదర్శ వృద్ధాశ్రమం చైర్మన్ బాల్ రెడ్డి. తమ హెూమ్ లో ఉండే ప్రతి ఒక్కరిని కూడా అదే రీతిలో దహన సంస్కార కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తాడు. ఇలాంటి కార్యక్రమాలకు ముందు నుండి సహాయ సహకారాలు అందిస్తూ తనకు తోడు నీడలా వెంటే ఉంటూ బాల్ రెడ్డికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న బండకింది ప్రసాద్ గౌడ్ తో పాటు వారి తోటి మిత్రులు కూడా ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొంటారు. అంతక్రియలలో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ లక్ష్మీ కృష్ణ గౌడ్, రాహుల్ కదం, గోపి, సుమన్ మరియు వృద్ధాశ్రమంలో ఉన్న తోటి వృద్ధులు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 26 :** నేడు( సోమవారం) జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలు శాంతియుత వాతావరణంల జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలని జనగామ రూరల్ సిఐ శ్రీనివాస్ యాదవ్ కోరారు. నల్లగొండ,వరంగల్,ఖమ్మం, ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నేపథ్యంలో ఆదివారం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను జనగామ రూరల్ సీఐ శ్రీనివాస్ యాదవ్, ఎస్సై నరేష్ తో కలిసి తనిఖీ నిర్వహించారు.అనంతరం పోలీసు భద్రత నడుమ బ్యాలెట్ బాక్సులను, బ్యాలెట్ పత్రాలను పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా అధికారులకు అయన పలు సూచనలు చేసారు.ఈ తనిఖీల్లో తహసీల్దార్ పురం యుగేందర్,పోలీసులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం






**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, మే - 26 ( అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మరిగడ్డ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 2002-2003 సంవత్సరానికి చెందిన టెన్త్ స్టూడెంట్స్ ఆదివారం రోజున ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా 2002-2003 సంవత్సరమన చదివిన విద్యార్థిని విద్యార్థులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. 2002-2003 సంవత్సరములో విద్య బోధన చేసిన గురువులకు ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్య బోధన బోధించిన మాగురువులు విట్టల్, మోహన్ రంగ, నరసయ్య, అంజయ్య, నరేష్, ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు అందరూ చాలా సంవత్సర తర్వాత కలిసినందుకు చాలా సంతోషంగా ఆనందంగా తన వ్యక్తిగత అనుభవాలు వ్యక్తం చేశారు.

# నేషనల్ ఒలంపియాడ్ పరీక్షల్లో విశ్వ భారతి విద్యార్థుల ప్రతిభ

**- నేషనల్ స్టేట్ ర్యాంకులతో విశ్వ భారతి ముందంజ**













**జ్యోతి నగర్ మే 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఫిబ్రవరిలో జాతీయ స్థాయిలో నిర్వహించిన సెమ్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో ఎన్ టి పి సి అన్నపూర్ణ కాలనీకి చెందిన విశ్వభారతి విద్యార్థులు లెవెల్ 1, లెవల్ 2 పరీక్షల్లో ప్రతిభ చూపి జాతీయ, రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి విజయ ప్రభంజనం సృష్టించారు. లక్షల మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పరీక్షల్లో విశ్వ భారతి విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ పరీక్షల్లో 8 క్లాస్ జే వెంకటరమణారావు నేషనల్ థర్డ్ ర్యాంక్, ఇ రాజ్ కుమార్ 9 క్లాస్ నేషనల్ థర్డ్ ర్యాంక్, యాంసానీ వివేష్ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ , పి నిక్షిప్త స్టేట్ ఫిఫ్త్ ర్యాంక్, సమీక్ష సర్కార్ స్టేట్ 8 సాధించారు. ఈ ర్యాంకులను జాతీయ కన్వీనర్ అరుకాల రామచంద్రారెడ్డి ప్రకటిస్తూ విజయం సాధించిన విద్యార్థులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ మార్కులు ర్యాంకులు వచ్చిన సందర్భంగా విశ్వ భారతి విద్యా సంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, స్టాప్ మెంబర్స్ విద్యార్థినీ విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందించారు. ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం ఉంటేనే ఇలాంటి ఫలితాలు సాధ్యమవుతాయని ఈ సందర్భంగా సహకరించిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# సింగరేణి నిర్లక్ష్యపు హత్యలు..ఈ హత్యలకు సమాధానం ఎక్కడ?



**- కందుల సంధ్యారాణి ఆగ్రహం**

**జ్యోతి నగర్ మే 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: 6** నెలల్లో అదే రోడ్ లో నలుగురు కార్మికుల ప్రాణాలు పోయాయి. ఇంకెప్పుడూ మేల్కొంటారు. కార్మికుడు చనిపోయాక వచ్చి స్ట్రీట్ లైట్స్ వెలిగించారు అనేది సింగరేణి ఎంతటి నిర్లక్ష్యంతో వ్యవహరిస్తుందో మనం అర్థం చేసుకోవచ్చు అని బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం రాత్రి 11 ఏ కార్మికుడు మరణించిన సంఘటన తెలుసుకొని అక్కడి స్థలానికి వెళ్లి పరిశీలించారు అనంతరం సింగరేణి ఆసుపత్రికి వెళ్లి యువ కార్మికుడికి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ

ఈరోజు 11%ూ% గని కార్మికుడు రాచపల్లి పోషం ఒక్కగానొక్క కొడుకు నాగరాజు యువకుడు ఉన్నతంగా చదివిన వాడు 30 ఏళ్ల వయస్సులోనే కేవలం సింగరేణి నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు కోల్పోయాం. ఇంకెంత మంది కార్మికుల భార్యల పుస్తెలు తెంపుతారు. ఇంకెంతమంది కార్మికుల బిడ్డలను అనాథలను చేస్తారు.గతం లో సింగరేణి అధికారులకు ప్రమాదకర 11%ూ% రోడ్ మీద ఎన్నో సార్లు విజ్ఞప్తులు చేసి పాత రోడ్ పునరిద్దరించాలి అని డిమాండ్ చేసినా కనీసం కర్మికులకైనా గతం లో ఉన్న రోడ్డు పై డ్యూటీ లకు రాకపోకలు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని ఎన్ని విజ్ఞప్తులు చేసినా బేఖాతరు చేసిన యాజమాన్యం ఇప్పుడు ఈ పోయిన ప్రాణాలకు సమాధానం చెప్పగలుగుతుందా? కానీ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నిర్లక్ష్యం ఇలానే కొనసాగితే కార్మికులందరిని కలుపుకొని ఉవ్వెత్తున ఉద్యమం చేయడానికి మేము సిద్ధం. రామగుండం లో ప్రతి పౌరుడిని కాపాడుకోవడమే రామగుండం బీజేపీ లక్ష్యం అని కందుల సంధ్యారాణి సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీఎంఎస్ నాయకులు యాదగిరి సత్తయ్య, శ్యామ్ పటేల్, బీజేపీ నాయకులు కోమల మహేష్, 32 వ డివిజన్ నాయకులు కొండపర్తి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి...





**- జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్...**

**మహబూబాబాద్ /గార్ల /మే 26/అక్షరం న్యూస్:** నల్గొండ ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజక వర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మే -27 న నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పేర్కొన్నారు.

పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు కొనసాగుతుందని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని పట్టభద్రుల ఓటర్లు వారి ఓటును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు

పోలింగ్ కేంద్రాల వద్ద ఎలా ఓటు వేయాలనే సమాచారాన్ని తెలిపే బ్యానర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేకమైన పెన్నును ఉపయోగించి ఓటు వేయవలసిందిగా ఎన్నికల కమిషన్ ఆదేశాలు కలవని ప్రతి ఒక్క పట్టభద్రుల ఎన్నికల నిబంధనలు పాటిస్తూ ఓటు వేయవలసిందిగా పట్టభద్రుల ఓటర్లకు సూచించారు. ఆదివారం రోజు ఫాతిమా హైస్కూల్ మహబూబాబాద్ నందు ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్లు లోకల్ బాడీ, రెవెన్యూ లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్ ల పర్యవేక్షణలో పోలింగ్ బ్యాలెట్ బాక్స్ లను డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరిగిందని అన్నారు.జిల్లాలో 18 మండల కేంద్రాలలో 36 పోలింగ్ కేంద్రాలకు డివిజన్ కేంద్రాలైన మహబూబాబాద్ లోని ఫాతిమా హైస్కూల్, తొర్రూరు లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ద్వారా

పోలింగ్ కేంద్రాలకు పంపిణీ ఏర్పాట్లు పూర్తి అయ్యాయి అని కలెక్టర్ అన్నారు. 8 రూట్లలో 8 మంది సెక్టోరియల్ అధికారులను నియమించడం జరిగిందని,39 మంది ప్రిసైడింగ్ అధికారులు , ఏపీవోలు, ఓపిఓలు 137 మంది పోలింగ్ అధికారులు,40 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగింది.

డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ద్వారా పోలింగ్ స్టేషన్లు వారీగా పోలింగు మెటీరియల్స్ తో సహా పోలింగ్ బ్యాలెట్ బాక్సులను పోలీస్ బందోబస్తు తో పోలింగ్ అధికారులకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలలో మొత్తం ఓటర్లు 34,933 కాగా అందులో 22,948 పురుషులుగాను 11 985 స్త్రీలుగా ఉన్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అలివేలు,మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి,మరియు పోలింగ్ అధికారులు సిబ్బందితోపాటు రెవెన్యూ యంత్రాంగం ఉన్నారు.

## రేపు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఐదవ వార్షికోత్సవం వేడుకలు

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 26 / అక్షరం న్యూస్ :** శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఐదవ వార్షికోత్సవం వేడుకలను మంగళవా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. మంగళవారం ఉదయం నుంచి అమ్మవారి అభిషేకములు, హోమము ఆంజనేయస్వామి విగ్రహం ఆవిష్కరణ, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## నూతన కమిటీ మణికొండ మున్సిపాలిటీ తిరుమల హిల్స్ నూతన కమిటీ ఎన్నిక



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 26 / అక్షరం న్యూస్ :** మణికొండ మున్సిపాలిటీ తిరుమల హిల్స్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా డాక్టర్ పీ.అవినాష్, ఉపాధ్యక్షులు ఎం.భరత్‌కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రావు, కోశాధికారి సుభాష్ నారాయణ్, సంయుక్త కార్యదర్శి రమణారెడ్డి, ఈసీ సభ్యులు అనురాధ, సౌజన్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తిరుమల హిల్స్ నూతన కమిటీ సభ్యులు అభివృద్ధిపై దృష్టి సారించడం జరుగుతుందన్నారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా తమకు తెలియజేయాలని వివరించారు.

## వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు...





**మెదక్ బ్యూరో, శివంపేట, మే 26(అక్షరం న్యూస్):** ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన దొంతి వేణుగోపాలస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవం సంధర్భంగా స్వామి వారి పల్లకి సేవల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజి రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కర్ణకార్ రెడ్డి,సుహాసిని రెడ్డి, సీనియర్ నాయకులు లక్మికాంతం, నవీన్ గుప్తా, వెంకట్ రామ్ రెడ్డి,చుక్క శ్రీను, దొంతి గ్రామ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, భాస్కర్, శ్రీనివాస్,నర్సాపూర్ మండలం ఒబిసిసెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్ నాయకులు ఆలయ అర్చకుడు వేణు గోపాలశర్మ గ్రామ ప్రజలకు తదితరలు ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఏసిపీ నర్సయ్య



**కొడకండ్ల,మే26(అక్షరం న్యూస్):** కొడకండ్ల మండల కేంద్రంలోని జెడ్పిఎస్ఎస్ లో సోమవారం రోజున జరుగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని ఆదివారం రోజున ఏసీపీ నర్సయ్య సందర్శించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రవణ్ కుమార్,పోలీస్ సిబ్బంది మరియు ఎన్నికల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఫిల్టర్ బెడ్ ద్వారా గార్ల ప్రజలందరికీ రక్షిత మంచినీరు అందించాలి...గిన్నారపు మురళి తారక రామారావు టీ జె ఎస్ రాష్ట్ర నాయకులు...మహబూబాబాద్ /గార్ల /మే 26/అక్షరం న్యూస్...మిషన్ భగీరథ నీళ్లకు అంతరాయం కలిగినప్పుడు ప్రత్యామ్నాయంగా గార్ల ఫిల్టర్ బెడ్ ద్వారా గార్ల పట్టణ ప్రజలకు రక్షిత మంచినీరు అందించాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు ప్రభుత్వ అధికారులను కోరారు.మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశం లో పాల్గొని ప్రసంగిస్తూ గతంలో భగీరథ నీళ్లు రానప్పుడు ప్రత్యామ్నాయంగా, ఫిల్టర్ బెడ్ ద్వారా నీళ్లు ఇవ్వడానికి పైపులైన్లు మరమ్మతు చేసి ఉంచారని తెలిపారు. భగీరథ నీళ్లు రాక మూడు రోజులు అవుతున్నప్పటికి ఇంత ఇంతవరకు ఫిల్టర్ బెడ్ నుంచి నీరు అందించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిల్టర్ బెడ్ ద్వారా రక్షిత మంచినీరు సరఫరాకు తక్షణమే ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు.

## మృతిని కుటుంబానికి బండి సంజయ్ ఆర్థిక సహాయం





కోహెడ/సిద్దిపేట,మే 26(అక్షరం న్యూస్)హుస్నాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో కోహెడ మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన జైరిపోతుల రాములు మృతి చదగా ఆయన కుటుంబ సభ్యులను బిజెపి నాయకులు పరామర్శించి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి,ఎంపి బండి సంజయ్ కుమార్ పంపించిన పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని భార్య జ్యోతి పిల్లలు గాయత్రి, అక్షిత కు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం, గుగ్గిళ్ల శ్రీనివాస్, బినవేని లక్ష్మణ్ యాదవ్, తాజమాజి వార్డు మెంబర్ ఖమ్మం సతీష్, బిజెపి ఓబీసీమోర్చా మండల అధ్యక్షుడు కక్కేర్ల దామోదర్ గౌడ్,బూత్ అధ్యక్షులు నాగు అజయ్, కొమిరె రామస్వామి,ఖమ్మం శ్రీనివాస్, పాలకొండ సాగర్, గ్రామస్థులు శనిగరం మహేందర్,శనిగరం తిరుపతి, జేరిపోతుల దేవేందర్, కనగండ్ల బాబు, జెక్కనపెల్లి మల్లయ్య, జేరిపోతుల మల్లయ్య, తదితరులు ఉన్నారు.

## ఆదర్శ పాఠశాల విద్యార్థిని అభినందించిన జిల్లా కలెక్టర్ పమేల సత్పతి



**కరీంనగర్/సైదాపూర్, మే26(అక్షరం న్యూస్):** మండలంలోని సోమరం ఆదర్శ పాఠశాల లోచదివిన మండలోని రాయికల్ విద్యార్థిని బోయిని భూమిక పదవ తరగతి లో 10 జి పి ఏ సాధించినందుకు గాను జిల్లా కలెక్టర్ పమేల సత్పతి విద్యార్థిని బోయిని భూమికను అభినందించారు. విద్యార్థినిని పలువురు అభినందించారు.

### అసాంఘిక కార్యకలాపాల నివారణకే లాడ్జిలు, హోటల్‌లలో

# ఆకస్మిక తనిఖీలు చేపట్టిన పోలీసులు..

**- నిబంధనలు విరుద్ధంగా లాడ్జిలు, హెూటల్ నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు**
**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మే - 26 (అక్షరం న్యూస్):** జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేకమైన చర్యల నివారణకే శనివారం రోజున రాత్రి సమయంలో వేములవాడ పట్టణంలో లాడ్జిలు, హెూటల్స్ పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా లాడ్జీలు, హెూటల్స్ నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుదాని ఈ సందర్భంగా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....
జిల్లాలో ఉన్న హెూటల్స్, లాడ్జి లలో అసాంఘిక కార్యాలపాలకు ,చట్టవ్యతిరేకమైన చర్యలకు తావులేకుండా శనివారం రోజున రాత్రి సమయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడాం జరిగిందని, లాడ్జిలలో బసకోసం వచ్చే వారి ఆధార్ కార్డు లు, ఇతర ఐడెంటిటీ కార్డులు తప్పకుండ తీసుకోవాలని,లాడ్జిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని, ఎవరైన కొత్తవారు, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి సమచారం ఇవ్వాలని సూచించారు.

# వైభవంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- 25 సంవత్సరాల తర్వాత కలుసున్న చిన్ననాటి మిత్రులు.**
**- విద్యా నేర్పిన గురువులను స్మరించుకుంటూ కన్నీటి పర్యంతం.**
**- మధుర జ్ఞాపకాలు గుండెల్లో పదిలంగా దాచుకున్న విద్యార్థులు.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మే - 26 (అక్షరం న్యూస్):** ఎక్కడో పుట్టి..ఎక్కడో పెరిగి చిన్ననాటి నుండి ఒకే విద్య సంస్థలో చదివిన పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత ఆత్మీయ వేదికపై కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆదివారం వేములవాడ పట్టణంలోని మహదేవ్ బాంకెట్ హల్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో శ్రీ వెంకటరమణ ఉన్నత పాఠశాలలో 1999-2000 బ్యాచ్ లో పదవ తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థినీ,విద్యార్థులు తమ చిన్ననాటి మధుర జ్ఞాపకాలను ఒకరికొకరు పంచుకున్నారు.గడిచిన 25 ఏళ్ల కాలంలో తమ మిత్రుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు.ఆత్మీయ సమ్మేళనం కోసం సుదూర ప్రాంతాల నుండి తమ పిల్లపాపలతో వచ్చి ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు.తమను ఉన్నతమైన స్థాయిలో నిలిపేందుకు అహర్నిశలు కృషి చేసిన విద్యా నేర్పిన గురువుల కష్టాన్ని గుర్తు చేసుకుంటూ వారిని ఘనంగా శాలువాతో సన్మానించి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ఒకరినొకరు పరిచయాలు చేసుకొని జీవితంలో వారు సాధించిన విజయాలు,కుటుంబ నేపథ్యంపై చర్చించుకున్నారు.గతంలో అకాల మరణం పొందిన గురువులు,విద్యార్థినీ, విద్యార్థులను స్మరించుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు.వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ వారికి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆత్మీయ సమ్మేళనానికి వచ్చిన వారందరికీ జ్ఞాపకంగా మెమోంటోలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థిని,విద్యార్థులు ఎంతో బాగోద్వేదానికి లోనయ్యారు.తమ చిన్ననాటి మిత్రులందరూ జీవితంలో మరింత గొప్పగా రాణించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఆత్మీయ సమ్మేళనం విజయవంతం కావడానికి నెల రోజులుగా కృషి చేసిన నిర్వాహకులు నక్క శ్యామ్ కుమార్,నేరెళ్ళ రాధిక, నేరెళ్ల దేవిక,ఏనుగంటి శివప్రసాద్,రాపర్తి సాయికృష్ణ,ఓటరికారి రజినీ, ఎం.డి షాదుల్లా,అరెల్లి నరేష్,పొలస కృష్ణ ,శివాపర్ణ,కరీంనగర్ సంతోష్,గంగాధర్,బోడిగే దీపక్,యామ బాబు లకు విద్యార్థులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఎగోళ్ళ నాగరాజు,గురువులు పారువెల్లి శ్రీనివాస్,యేల్ల పోశెట్టి,జగన్మోహన్,గోపన్నగారి శ్రీనివాస్,సరళ మేడం లతో పాటు విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్గల్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం..









**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మే - 26 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో ఆదివారం వన్ హాస్పిటల్స్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యులు కీర్తిశేషులు చీటి విజయ కుమార రావు జ్ఞాపకార్థం ఆయన కుమార్తె చీటి లక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో భాగంగా గ్రామస్తులకు ఉచితంగా బి.పి, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్య శిబిరం నిర్వాహకురాలు డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ఎన్గల్ గ్రామస్తులు వైద్యం చేయించుకోవడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తీర్చడంతో పాటు వారికి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ఈ మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.
గ్రామస్తులు ఎవరైనా, ఎప్పుడైనా, వారికి ఎలాంటి ఆరోగ్య సమస్య ఉన్న కరీంనగర్ లోని తమ ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకోవచ్చని, అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించేందుకు తమ వైద్యులు సిద్ధంగా ఉన్నారని,
తమ ఆసుపత్రిలో ఆయా కంపెనీల హెల్త్ ఇన్సూరెన్స్ లు పని చేస్తాయని, క్యాష్ లెస్ ట్రీట్మెంట్ కూడా అందుబాటులో ఉందని అన్నారు. ఈ చక్కటి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.

# ఆర్టీసీలో యూనియన్ల అనుమతికి అడ్డుపడుతున్న ఎండి సజ్జనార్



**- ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి**

**జ్యోతి నగర్ మే 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ( ఆర్టీసీ) లో యూనియన్ల రద్దు కావడంతో కార్మిక చట్టాలు అమలు కాక ఆర్టీసీ కార్మికులంతా అడ్డా కార్మికులుగా మారి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆర్టీసీ ఉద్యోగుల మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి అన్నారు. గోదావరిఖని ఆర్టీసీ డిపో ఉద్యోగి గీట్ల జితేందర్ రెడ్డి పదవి విరమణ సందర్భంగా స్థానిక ఆదిత్య లాడ్జిలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఆర్టీసీలో యూనియన్ రద్దు కావడంతో కార్మికులు 8 గంటల పని దినాన్ని పాటించకుండా కార్మికులచే 16 గంటల వరకు పనులు చేయించుకోవడం వల్ల అనేక మంది కార్మికులు మానసిక ఒత్తిళ్లకు గురి కావడంతో పాటు శ్రమ పెరిగి ఏ సంస్థలో జరగని విధంగా సుమారు 300 మంది ఆర్టీసీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా మృతి చెందడం జరిగిందని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్మికులకు పని ఒత్తిడి లేకుండా పిఎఫ్, పి ఆర్ సి అమలు చేస్తామని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని అన్నారు. ఆయన ఇచ్చిన హామీ ప్రకారంగా కార్మికులకు బకాయిలు చెల్లించాలని కోరారు, ఆర్టీసీలు తిరిగి యూనియన్లను ఏర్పాటు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న ఆర్టీసీ ఎండి సజ్జనార్ అడ్డుపడుతున్నాడని అన్నారు, ఆర్టీసీలో యూనియన్లు ప్రవేశిస్తే ఎండి అవినీతి అక్రమాలు జరగవనే యూనియన్ రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు,.
ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికులకు మేలు చేయాలని ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నుకోరినట్లు తెలిపారు, ఖమ్మం నల్గొండ వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఆర్టీసీ కార్మికులంతా ఐక్యంగా ఉండి గెలిపించాలని కోరినట్లు తెలిపారు, గోదావరిఖని డిపో నుండి పదవి విరమణ పొందిన గిట్ల జితేందర్ రెడ్డి 35 సంవత్సరాలుగా తన సర్వీస్ కాలం పూర్తిగా ఒకే డిపోలో పనిచేసి ఇతర కార్మికులకు ఆదర్శవంతంగా ఉన్నాడని అన్నారు. పదవి విరమణ పొందిన జితేందర్ రెడ్డి కి పలువురు సాలువల తో సత్కరించారు. ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ తన సర్వీస్ మొత్తం ఆర్టీసీ అంకితం చేశానని అన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో ఆర్టీసీ కార్మికులు ఎంతో కష్టపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ నాయకులు నాగేందర్ బెంజిమెన్ కే మల్లేశం జగన్మోహన్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు .



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609